76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21

ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రులందరికీ శుభాకాంక్షలు
- యాసిర్ ఖాన్ సర్వీసెస్, రాయపూడి (అమరావతి)
94401 47438

రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

ఆంధ్రప్రదేశ్ క్యాబినేట్ మంత్రులందరికీ హార్ధిక శుభాకాంక్షలు
- 'రాజధాని వార్తలు' స్టాఫ్, ఎన్ఆర్ఐ మిత్రులు
రాయపూడి (అమరావతి)

అమరావతి సంపుటి : 4 సంచిక : 36, పేజీలు 4, వెల: రూ. 2.00 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక | సోమవారం 10 - ఆదివారం 16 జూన్,2019
Amaravati Volume : 4 Issue : 36, Pages 4, Rate : 2.00 | ANDHRA PRADESH CAPITAL'S FIRST TELUGU WEEKLY | Monday 10 - Sunday 16 June, 2019

ధర్మాన కృష్ణదాస్
నియోజకవర్గం: నరసన్నపేట
శాఖ : రోడ్లు, భవనాలు

బొత్స సత్యనారాయణ
నియోజకవర్గం: చీపురుపల్లి
శాఖ : మున్సిపల్, అండ్ అర్బన్ డెవలప్‌మెంట్

పాముల పుష్ప శ్రీవాణి
నియోజకవర్గం: కురుపాం
డిప్యూటీ సీఎం
శాఖ : గిరిజన సంక్షేమం

ముత్తంశెట్టి శ్రీనివాసరావు
(అవంతి శ్రీనివాస్)
నియోజకవర్గం: భీమిలి
శాఖ : టూరిజం, సాంస్కృతిక యువజన వ్యవహారాలు

కురసాల కన్నబాబు
నియోజకవర్గం: కాకినాడ రూరల్
శాఖ :వ్యవసాయం, సహకార సంఘం

పిల్లి సుభాష్ చంద్రబోస్
నియోజకవర్గం: మండపేట
డిప్యూటీ సీఎం,
శాఖ : రెవెన్యూ,స్టాంపు, రిజిస్ట్రేషన్

తపినిపి విశ్వరూప్
నియోజకవర్గం : అమలాపురం
శాఖ : సాంఘిక సంక్షేమం

ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని)
నియోజకవర్గం : ఏలూరు
డిప్యూటీ సీఎం
శాఖ :వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం

కొలువు తీరిన జగన్ డ్రీం టీమ్

ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైసీపీ..ఇప్పుడు మరో కీలక ఘట్టం పూర్తి చేసింది. సీఎం జగన్ కేబినెట్ 25 మంది మంత్రులతో కొలువు తీరింది. నిర్ణయించిన ముహూర్తం మేరకు సరిగ్గా 11.49 గంటలకు గవర్నర్ ప్రమాణ స్వీకార వేదిక వద్దకు చేరుకున్నారు. గవర్నర్ తో పాటుగా సీఎం జగన్ సైతం ఉన్నారు. తొలుత శ్రీకాకుళం జిల్లాకు చెందిన మంత్రుల నుంచి ప్రమాణ స్వీకారం మొదలు పెట్టారు. ధర్మాన కృష్ణదాస్ తొలుత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు.

రాజధాని వార్తలు, అమరావతి : ఏపీ సీఎం జగన్ డ్రీం కేబినెట్ కొలువు తీరింది. శనివారం మధ్యాహ్నం సరిగ్గా 11.49 గంటలకు గవర్నర్ నరసింహన్ మొత్తం 25 మంది మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీకాకుళం జిల్లా నుండి మొదలు పెట్టిన మంత్రుల ప్రమాణ స్వీకారం అనంతపురం జిల్లా మంత్రితో ముగిసింది. పలువురు కొత్త మంత్రులు భావోద్వేగానికి గురయ్యారు. జగన్ ప్రతి మంత్రిని ఆత్మీయ ఆలింగనంతో అభినందించారు. ఇద్దరు మంత్రులు ఆంగ్లం లో ప్రమాణ స్వీకారం చేయగా..మిగిలిన వారు తెలుగులోనే తమ ప్రమాణ స్వీకారాలు ముగించారు. మొదట ధర్మాన కృష్ణదాస్ తొలుత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. ఆ తరువాత వరుసగా విజయనగరం,

ఐదుగురు ఉప ముఖ్యమంత్రులు.. ఏడు బీసీ, ఐదు ఎస్సీ, నాలుగు రెడ్డి, నాలుగు కాపు, ఒక్కొక్క మైనార్టీ, వైశ్య, క్షత్రియ, ఎస్టీ మంత్రులు

విశాఖ, తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, కడప... చివరగా అనంతపురం నుండి శంకరనారాయణ ప్రమాణ స్వీకారంతో ఈ కీలక ఘట్టాన్ని ముగించారు. ఈ సారి కేబినెట్‌లో మంత్రులుగా పని చేసిన అనుభవం ఉన్న వారు ఆరుగురే ఉన్నారు. మిగిలిన 19 మంది కొత్త వారే. అయితే, ఎవరూ కూడా ప్రమాణ స్వీకార సమయంలో ఎక్కడా తడబాటుకు గురి కాలేదు. అందూ స్పష్టంగా తన ప్రమాణ స్వీకార సందేశాన్ని చదవగలిగారు. అందరూ తెలుగులోనే ప్రమాణం చేయగా..ప్రకాశం జిల్లాకు చెందిన ఆదిమూలపు సురేష్, నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి గౌతం రెడ్డి మాత్రం ఆంగ్లంలో ప్రమాణ స్వీకారం చేసారు. ఇక సురేష్, అనిల్, పేర్ని నాని, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లాంటి వారు ఉద్వేగానికి గురయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మంత్రులంగా జగన్ వద్దకు వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. జగన్ సైతం వారందరినీ ఆలింగనం చేసుకొని అభినందనలు తెలిపారు. గవర్నర్ సైతం మంత్రులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

అభిమానుల సందడి

మొత్తం 25 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేయగా ..కృష్ణాజిల్లా నుండి కొడాలి నాని,పేర్ని నాని ప్రమాణ స్వీకార సమయంలో అభిమానులు పెద్ద ఎత్తున హర్ష ధ్వానాలు చేసారు. అదే విధంగా నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే సమయంలోనూ అదే రకమైన సందడి కనిపించింది. నెల్లూరు నుండి పెద్ద ఎత్తున అభిమానులు తరలి వచ్చారు. బాలినేని శ్రీనివాస రెడ్డి... పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మద్దతు దారులు సైతం పెద్ద ఎత్తున ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వచ్చారు. మంత్రుల ప్రమాణ స్వీకారం ముగిసిన తరువాత గవర్నర్..ముఖ్యమంత్రి కొత్త మంత్రులతో కలిసి గ్రూపు ఫొటోలు దిగారు.

చెరుకువాడ శ్రీరంగనాథ రాజు
నియోజకవర్గం: ఆచంట
శాఖ : గృహ నిర్మాణం

తానేటి వనిత
నియోజకవర్గం: కొవ్వూరు
శాఖ : మహిళా శిశుసంక్షేమం

పేర్ని వెంకట్రామయ్య (నాని)
నియోజకవర్గం: మచిలీపట్నం
శాఖ : రవాణా,సమాచార

వెల్లంపల్లి శ్రీనివాస్
నియోజకవర్గం: విజయవాడ (పశ్చిమ)
శాఖ : దేవాదాయ

మేకతోటి సుచరిత
నియోజకవర్గం: ప్రత్తిపాడు
శాఖ : హోం, విపత్తు నిర్వహణ

మోపిదేవి వెంకటరమణ
నియోజకవర్గం: రేపల్లె
శాఖ : పశుసంవర్ధక,మత్స్య,మార్కెటింగ్

బాలినేని శ్రీనివాసరెడ్డి
నియోజకవర్గం: ఒంగోలు
శాఖ : ఆటవీ, పర్యావరణ, సైన్స్,టెక్నాలజీ

ఆదిమూలపు సురేశ్
నియోజకవర్గం: ఎర్రగొండపాలెం
శాఖ : విద్యా

అనిల్‌కుమార్ యాదవ్
నియోజకవర్గం: నెల్లూరు సిటీ
శాఖ : ఇరిగేషన్

కొడాలి నాని
నియోజకవర్గం: గుడివాడ
శాఖ : పౌరసరఫరాలు, వినియోగదారుల

మేకపాటి గౌతమ్‌రెడ్డి
నియోజకవర్గం: ఆత్మకూరు
శాఖ : పరిశ్రమలు, వాణిజ్యం,ఐటీ

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
నియోజకవర్గం: పుంగనూరు
శాఖ : పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గనులు

కె.నారాయణస్వామి
నియోజకవర్గం: గంగాధర నెల్లూరు
డిప్యూటీ సీఎం
శాఖ : ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్

బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి
నియోజకవర్గం: డోన్
శాఖ : ఆర్థిక , ప్రణాళిక, శాసనసభ వ్యవహారాలు

గుమ్మనూరు జయరాం
నియోజకవర్గం: ఆలూరు
శాఖ : కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగారాలు

షేక్ అంజద్ బాషా
నియోజకవర్గం: కడప
డిప్యూటీ సీఎం
శాఖ: మైనార్టీ సంక్షేమం

యం. శంకరనారాయణ
నియోజకవర్గం: పెనుకొండ
శాఖ : బీసీ సంక్షేమం

ఏపీ కొత్త మహిళా మంత్రులు

రాజధాని వార్తలు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ కొత్త మంత్రివర్గం శనివారం నాడు ప్రమాణం చేసింది. మొత్తం 25 మంది సభ్యులున్న మంత్రివర్గంలో ముగ్గురు మహిళలకు స్థానం దక్కింది. రాష్ట్ర అసెంబ్లీలో 14 మంది మహిళా ఎమ్మెల్యేలున్నారు. అంటే మొత్తం శాసనసభ్యులలో మహిళలు 8 శాతం మాత్రమే. వారిలో ఒక్కరు మినహా మిగిలిన వారంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులే. వారిలో **పాముల పుష్ప శ్రీవాణి, తానేటి వనిత, మేకతోటి సుచరిత** మంత్రులుగా ప్రమాణం చేశారు. సినీ నటి ఎమ్మెల్యే రోజాకు కూడా మంత్రి పదవి దక్కుతుందన్న ఊహాగానాలు వినిపించినా, ఆమెకు ఆ పదవి దక్కలేదు. ఈసారి అసెంబ్లీకి ఎన్నికయిన మహిళా ఎమ్మెల్యేలలో గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నుంచి గెలిచిన మేకతోటి సుచరిత సీనియర్ ఎమ్మెల్యే. ఆమె మూడు సార్లు శాసనసభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఇక ఆ తర్వాత ఆర్కే రోజా, పాముల పుష్ప శ్రీవాణి, విశ్వసరాయి కళావతి వంటి వారు గత శాసనసభలో కూడా సభ్యులుగా ఉన్నారు. 2009లో గెలిచిన తానేటి వనిత మరోసారి విజయం సాధించారు. టీడీపీ తరఫున గెలిచిన ఏకైక మహిళ ఆదిరెడ్డి భవానీ. ఈమె రాజమహేంద్రవరం అర్బన్ నుంచి ఎన్నికయ్యారు. ఈమెతో సహా ఈసారి 9 మంది మహిళలు తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెడుతున్నారు. వారిలో శ్రీకాకుళం జిల్లా పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, విశాఖ జిల్లా పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, తూర్పు గోదావరి జిల్లా రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, గుంటూరు జిల్లా తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజనీ, కర్నూలు జిల్లా ప్రత్తికొండ ఎమ్మెల్యే కె శ్రీదేవి, అనంతపురం జిల్లా శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే కేవీ ఉషాశ్రీ చరణ్ ఉన్నారు. చంద్రబాబు కేబినెట్‌లో తొలుత ముగ్గురు మహిళలకు అవకాశం దక్కింది. వారిలో పరిటాల సునీత, పీతల సుజాత, కిమిడి మృణాళిని ఉన్నారు. ఆ తర్వాత విస్తరణలో పీతల సుజాత, మృణాళిని

- మిగతా 4 లో

చెవిరెడ్డికి రెండు పదవులు

సీఎం జగన్ నిర్ణయం

రాజధాని వార్తలు, అమరావతి : జగన్‌కు అత్యంత నమ్మకస్తుడిగా, సన్నిహితుడిగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి సామాజిక సమీకరణాల వల్లే మంత్రి పదవి దక్కలేదనే భావన ఉంది. మంత్రి పదవులు విషయంలో సామాజిక సమీకరణాలకు ఎక్కువగా ప్రాధాన్యం ఇచ్చిన ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి... తనకు అత్యంత సన్నిహితంగా ఉండే కొందరిని కేబినెట్‌లోకి తీసుకోలేకపోయారు. ఆ జాబితాలో చిత్తూరు జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా ఉన్నారు. జగన్‌కు అత్యంత నమ్మకస్తుడిగా, సన్నిహితుడిగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి సామాజిక సమీకరణాల వల్లే మంత్రి పదవి దక్కలేదనే భావన ఉంది. దీంతో ఆయనకు అసెంబ్లీలో విప్‌గా నియమించారు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. అయితే తాజాగా చెవిరెడ్డికి మరో పదవి కూడా ఇచ్చేందుకు వైఎస్ జగన్ సిద్ధమైనట్టు తెలుస్తోంది. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ(తుడా) చైర్మన్ పదవి కూడా త్వరలోనే చెవిరెడ్డికి దక్కబోతున్నట్టు సమాచారం. మొత్తానికి మంత్రివర్గంలో చోటు దక్కించుకోలేకపోయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి జగన్ రెండు కీలక పదవులు అప్పగించారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

ఉద్యోగులు ఫిదా

27 శాతం ఐఆర్... సీపీఎస్ రద్దుకు సీఎం సానుకూలం

రాజధాని వార్తలు, అమరావతి : ఉద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీకి తగ్గట్టుగానే సీపీఎస్ రద్దుపై నిర్ణయం తీసుకుంటామని ఏపీ కొత్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగులకు గుడ్ న్యూస్ అందించారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా సచివాలయంలో అడుగుపెట్టిన సీఎం జగన్‌ను ఉద్యోగులు కలిసి అభినందనలు తెలియజేశారు. వారి సమస్యలు విన్న వైఎస్ జగన్... ఉద్యోగులకు 27 శాతం ఐఆర్ ఇచ్చే అంశంపై సానుకూలంగా స్పందించారు. దీనిపై కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు కూడా పెంచుతామని జగన్ తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఉద్యోగుల సహకారం ఎంతో అవసరమని జగన్ వారితో అన్నారు. చంద్రబాబుతో సన్నిహితంగా ఉన్న ఉద్యోగులను కూడా తాను తప్పుబట్టబోనని జగన్ అన్నట్టు సమాచారం. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించే నిర్ణయాలు తీసుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి... తాజాగా ఐఆర్, సీపీఎస్ అంశాలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీబీఐకి ఏపీలో గ్రీన్ సిగ్నల్ !

రాజధాని వార్తలు, అమరావతి : ఏపీలో సీబీఐకి అనుమతి ఇస్తూ ముఖ్యమంత్రి జగన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గత చంద్రబాబు ప్రభుత్వం ఏపీలో సీబీఐకు సాధారణ అనుమతిని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన జగన్ ఆ ఉత్తర్వులను రద్దు చేస్తూ సీబీఐకి సాధారణ అనుమతిని పునరుద్ధరించారు. దీని ద్వారా సీబీఐ విచారణకు ఏపీలో అవకాశం ఏర్పడుతుంది. దీంతో..ఇప్పుడు జగన్ వ్యూహాత్మకంగానే సీబీఐకు అనుమతి ఇచ్చారని..ఆయన తొలి లక్ష్యాన్ని సైతం నిర్ధేశించుకున్నారని చెబుతున్నారు. మరి..ఆయన లక్ష్యం ఏంటి..

తొలి టార్గెట్ ఫిక్స్...

సీబీఐకు ఏపీలో అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి జగన్ తదుపరి చర్యల మీద పక్కా ఆలోచనలతో ఉన్నట్లుగా స్పష్టం అవుతోంది. కేబినెట్ ఏర్పాటు..తొలి విడత అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత జగన్ ఏపీలో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి మీద దృష్టి పెడతారని చెబుతున్నారు. అందులో భాగంగా..**ముందుగా తమ ప్రభుత్వం అవినీతి రహిత పాలన విషయంలో ఎంత పకడ్బందీగా అడుగులు వేస్తుందో ప్రజలకు స్పష్టత వచ్చేలా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు.** అందులో భాగంగానే జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు. ఇక, రాజధాని భూ స్కాం మీద జగన్ సీబీఐ విచారణకు ఆదేశించే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. అయితే, ఆ విచారణ రాజధాని నిర్మాణం మీద ప్రభావం పడకుండా కేవలం భూముల అమ్మకాలు..తెర వెనుక వ్యక్తుల వరకే పరిమితం చేస్తారని చెబుతున్నారు.

ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారినికి ముందే జగన్ ఢిల్లీ వెళ్లి ప్రధానితో సమావేశమయ్యారు. ఆ వెంటనే జరిగిన మీడియా సమావేశంలో రాజధాని భూ కుంభకోణం తీవ్రమైన నేరంగా చెబుతూ..విచారణ తప్పదనే సంకేతాలు ఇచ్చారు. ఇదే సమయంలో అగ్రిగోల్డ్ వ్యవహారంలో కీలకమైన హాయ్ ల్యాండ్ గురించి జగన్

- మిగతా 4 లో

రాజధాని వార్తలు కలం

సుపరిపాలనకు నాంది..

తెలుగుదేశం పార్టీలో కమ్మవర్గానికి, వైసీపీలో రెడ్ల వర్గానికి ప్రాముఖ్యత దక్కుతుందని మిగతా వర్గాలకు ఎంగిలి చేయి విదిల్చినట్లు ఒకటి రెండు పదవులు ఇస్తారని ప్రజలు ఇంతవరకు నమ్మారు. ఇందుకు కారణం గతంలో ఇదే తీరున ఆయా వర్గాలకు పదవులు అందడమే... అయితే ఆ ఆలోచనా విధానం తప్పని నిరూపిస్తూ, భవిష్యత్‌లో ఏ వర్గం నుంచి అసంతృప్తులు లేకుండా ఉండేందుకు ముందుగానే ఆచితూచి వ్యవహరిస్తున్నారు ముఖ్యమంత్రి జగన్. అందులో భాగంగా గత ప్రభుత్వంలో ఏమాత్రం ప్రాతినిధ్యం లేకుండా పోయిన (అసెంబ్లీ ఎన్నికలకు ఆర్నెల్ల ముందు ఎంఏ షరీఫ్‌కి మంత్రిమండలి చైర్మన్ పదవి కట్టబెట్టారు) ముస్లిం మైనార్టీకి, ఎస్సీ,ఎస్టీ, బీసీ, కాపు వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ ఏకంగా ఐదుగురికి ఉపముఖ్యమంత్రి పదవులు కెటాయించారు. అంతేకాకుండా సీనియార్టిని పరిగణలోకి తీసుకోకుండా విధేయులకే మంత్రిపదవులతో పట్టంకట్టారు. అయితే 151 సీట్లతో అత్యంత భారీ మెజార్టి కలిగిన వైసీపీ నుంచి కేవలం 25 మందికి మాత్రమే పదవులు కట్టబెట్టడం కత్తిమీద సామే.. అని చెప్పక తప్పదు. దీనిని పరిష్కరించేందుకు మరో రెండున్నరేళ్లలో ప్రస్తుత మంత్రులను స్థానంలో కొత్త మంత్రులకు చోటుకల్పిస్తామని ఆశావహుల ఆశలను సజీవంగా ఉంచారు. ఉద్యోగుల విషయంలో సమయపాలనకు అవకాశం ఇచ్చిన సీఎం అధిక శ్రమ, ఒత్తిడి నుంచి వారిని బయటకు లాగారని ఒప్పుకోక తప్పదు. ఇదే సమయంలో వారిలోని దీక్షాదక్షతలను వెలికి తీసి కార్యదక్షతతో జగన్ ముందుకు సాగాలి. వాస్తవానికి 2014 ఎన్నికల ప్రచారంలో ఉద్యోగుల విషయంలో తన పద్ధతిని మార్చుకుంటానన్న చంద్రబాబు తన తీరును మార్చుకోకపోవడమే కాకుండా అసందర్భ,అతిశయోశక్తులతో గంటల తరబడి ప్రసంగిస్తూ ఉద్యోగుల పనిగంటలను వృధా పరిచారు. సచివాలయంలో జరిగిన ఒక కార్యక్రమం తర్వాత అల్పాహార ప్లేట్లను చంద్రబాబు ఫోటోపై వేసినప్పుడే ఆ విషయాన్ని ఆయన గుర్తించాల్సింది. అయితే ఇవేమీ పట్టించుకోకుండా, కుటుంబానికి వారిని దూరం చేస్తూ, సాగదీత కార్యక్రమాలు చేపట్టడం ఎన్నికల ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపింది. అదే సమయంలో ఒక ఛానల్ అధినేత సైతం ఉద్యోగులను కించపరుస్తూ మాట్లాడటం కూడా ఉద్యోగులకు తీవ్ర అసంతృప్తికి లోను చేసింది. యూనియన్ నాయకులను గుప్పిట్లో ఉంచుకోవడం కూడా ఉద్యోగుల ఆగ్రహానికి కారణమయ్యింది. విద్య, వైద్యం, వ్యవసాయ శాఖలను ముఖ్యమంత్రే నిర్వహించడం ప్రజల్లో ఆశలను రేపుతున్నా నిండుకున్న ఖజానాతో ఎంతవరకు న్యాయం చేస్తారో చెప్పడం కష్టమే.. ఏది ఏమైనా ఒక ఉత్తమోత్తమ మార్గంలో ప్రయాణించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకోవడం ప్రజలకు ఊరట నిస్తోంది. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగులకు భరోసా కలిగించడం ద్వారా వారి సేవలను మరింతగా ఉపయోగించుకోవాలి. అలాగే వారిలో జవాబుదారీతనం కూడా పెంచాలి. మూడు దశాబ్దాలకు పైబడి అమలుకు నోచుకోని పోలీసులకు వారాంతపు సెలవల విధానాన్ని ఈ ప్రభుత్వం చేపడితే , అది రాష్ట్రానికే గర్వకారణం అవుతుంది. బాధత్యలే తప్ప సెలవు పొందే హక్కులేని పోలీసులకు వరమవుతుంది. ఉద్యోగులను, మంత్రులను, ప్రజాప్రతినిధులను సమన్వయం చేస్తే రాష్ట్ర ప్రభుత్వానికి సుపరిపాలన సాధ్యమవుతుంది. పారదర్శక పాలన ప్రజలకు అందుతుంది. ప్రజా నాయకుడిగా జగన్ చరిత్రలో నిలుస్తారు.

నా స్కూలు రీ ఓపెన్ చేశారని మీరిద్దరు ఇంతగా సంతోషపడటం ఏం బాగోలేదు..

భానుడి భగభగలకు చెక్..

కేరళను తాకిన నైరుతీ రుతుపవనాలు!

రాజధాని వార్తలు, కేరళ : ఎండలతో అల్లాడిపోతున్న భారతీయులకు శుభవార్త. దాదాపు వారం రోజులుగా ఎదురుచూస్తున్న నైరుతీ రుతుపవనాలు ఈరోజు భారత తీరాన్ని తాకాయి. కేరళ రాష్ట్రాన్ని రుతుపవనాలు ఈరోజు తాకినట్లు భారత వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపింది. ఈ రుతుపవనాలు క్రమంగా దేశమంతటా విస్తరిస్తాయని చెప్పింది. ఇప్పటికే రుతుపవనాల ప్రభావంతో కేరళలో చాలాచోట్ల వర్షాలు ప్రారంభమయ్యాయని పేర్కొంది. రాబోయే నెలరోజుల్లో నైరుతీ రుతుపవనాలు దేశమంతటికీ విస్తరిస్తాయని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు. నైరుతీ రుతుపవనాలతో ఈసారి సాధారణ వర్షపాతమే నమోదు అవుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ ఏడా ది జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో నైరుతి రుతుపవనాల కారణంగా దేశవ్యాప్తంగా దీర్ఘకాలిక సగటులో 96 శాతం వర్షపాతం నమోదు అవుతుందని వెల్లడించింది. భారత్ లో నమోదయ్యే వర్షపాతంలో 70 శాతం నైరుతీ రుతపవనాల ద్వారానే వస్తాయి.

స్వల్పంగా పెరగనున్న విమాన ప్రయాణ ధరలు

జూలై ఒకటి నుంచి అమల్లోకి

రాజధాని వార్తలు, గన్నవరం : దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణ ధరలు స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం అమలులో ఉన్న ప్యాసింజరు సర్వీస్ ఫీజుకు బదుగా ఏవియేషన్ సెక్యూరిటీ ఫీజు(ఏఎస్ఎఫ్)ను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం ఇందుకు కారణం. ఈ విధానంలో వచ్చేనెల ఒకటి నుంచి అమల్లోకి రానుంది. ప్రస్తుతం దేశీయ ప్రయాణికుల నుంచి ప్యాసింజర్ సర్వీస్ ఫీజు (పీఎస్ఎఫ్) రూ.130 రూపాయలు వసూలు చేస్తున్నారు. అలాగే అంతర్జాతీయ ప్రయాణాలు చేసే వారికి ప్రస్తుతం 3.25 డాలర్లు (దాదాపు 211 రూపాయలు) వసూలు చేస్తున్నారు. దీనికి బదులుగా విమాన భద్రతా రుసుము (ఏవియేషన్ సెక్యూరిటీ ఫీజు) వసూలు చేస్తారు. దేశీయ ప్రయాణికుల నుంచి దీన్ని రూ.150గాను, విదేశీ ప్రయాణికుల నుంచి 4.85 డాలర్లకు (అంటే 315 రూపాయను) వరకు వసూలు చేయనున్నారు. తాజా మార్పు వల్ల ప్రయాణికుల టికెట్టు ఖర్చులు పెరగనున్నాయి.

టీడీపీకి పునర్‌వైభవం దక్కేనా?

భారతదేశ రాజకీయ చరిత్రలోనే తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఎంతో ప్రత్యేకం. దేశంలోని ఏ ప్రాంతీయ పార్టీకీ లేని ఎన్నో ప్రత్యేకతలు తెలుగుదేశం సొంతం.ఆ పార్టీ 37 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంది. కానీ, ఈ ఎన్నికల్లో తెలుగుదేశం గతంలో ఎన్నడూ చూడనంతగా దెబ్బతింది.

ఆత్మగౌరవ నినాదంతో...

తెలుగు ముఖ్యమంత్రులను కాంగ్రెస్ అవమానిస్తోందని, నందమూరి తారక రామారావు (ఎన్టీయార్) 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించారు. చైతన్య రథం ఎక్కి 'తెలుగువారి ఆత్మగౌరవం' పేరుతో రాష్ట్రమంతా ప్రచారం నిర్వహించారు.బీసీలకు, యువతకు పెద్దసంఖ్యలో టికెట్లు ఇచ్చారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తొలి ప్రాంతీయ పార్టీగా టీడీపీని నిలిపారు.

జాతీయ స్థాయిలో...

జాతీయ స్థాయిలో లోక్‌సభలో ప్రతిపక్షంగా ఉన్న మొదటి ప్రాంతీయ పార్టీగా టీడీపీ చరిత్రలో నిలిచింది. 1984 లోక్‌సభ ఎన్నికల్లో 30 ఎంపీ సీట్లు గెలవడంతో లోక్‌సభలో ప్రతిపక్షంగా నిలబడింది. (అధికారిక ప్రతిపక్షం కాదు) కానీ ఆ ఆనందం ఎంతో కాలం నిలవలేదు. ఆ తరువాత 1989 లోక్‌సభ ఎన్నికల్లో కేవలం రెండు స్థానాలకే టీడీపీ పరిమితం అయిపోయింది. 1989లో నేషనల్ ఫ్రంట్ తరపున వీపీ సింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో, 1996లో యునైటెడ్ ఫ్రంట్ తరపున దేవెగౌడ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో, తరువాత ఎన్డీఏలో కీలక పాత్ర పోషించింది.తాజాగా తన చిరకాల ప్రత్యర్థి, ఎవరికి వ్యతిరేకంగా పార్టీ పెట్టారో ఆ కాంగ్రెస్‌తో టీడీపీ చేతులు కలిపింది. ఈసారి కేంద్రంలో ఎవరికీ మెజారిటీ రాకపోతే గతంలోలాగానే కేంద్రంలో చక్రం తిప్పాలని తెలుగుదేశం నేతలు భావించారు. ఏ నాయకుడూ తిరగనంతగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ, ముంబైలలో అనేకసార్లు ఆ పార్టీ అధినేత చంద్రబాబు పర్యటించారు. కానీ, ఫలితాలు తారుమారయ్యాయి.కేంద్రంలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఎదిగింది. తెలుగుదేశం పార్టీ మూడు ఎంపీ స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

టీడీపీ ఘన చరిత్ర

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీయార్ మొత్తం మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. చంద్రబాబు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా రెండుసార్లు, పదవి మార్పిడి ద్వారా ఒకసారి మొత్తం మూడుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు.294 స్థానాలున్న ఉమ్మడి ఏపీలో మూడుసార్లు 200కి పైగా స్థానాలు గెలుచుకున్న ఘనత తెలుగుదేశం సొంతం. 1985లో కాంగ్రెస్ సహకారంతో నాదెండ్ల భాస్కర రావు తిరుగుబాటును కూడా సమర్థంగా తిప్పికొట్టగలిగింది. 1995లో చంద్రబాబు నాయకత్వంలో పార్టీలో తిరుగుబాటు జరిగింది. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీయార్‌ను ఆ పార్టీ నుంచి బయటకు పంపారు. ఆ పార్టీ ఎన్నికల గుర్తు సైకిల్ కోసం కూడా గొడవ జరిగింది.చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీకే సైకిల్ గుర్తు కేటాయిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. "ఎన్టీయార్‌లో నైతిక విలువలు శూన్యం" అంటూ అప్పట్లో ఇండియా టుడే వారపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చంద్రబాబు ఆరోపించారు. కానీ, ఆ తరువాత "ఎన్టీయార్ దైవాంశ సంభూతుడు" అంటూ ఆయనే వివిధ బహిరంగ సభల్లో స్తుతించారు. ఎన్టీయార్ పేరిట అనేక పథకాలూ ప్రవేశపెట్టారు.

చంద్రబాబు నేతృత్వంలో...

చంద్రబాబు హయాంలో తెలుగుదేశం కొత్తగా ఎదిగింది. దేశంలోని అత్యంత వ్యవస్థీకృతమైన పార్టీల్లో ఒకటిగా తెలుగుదేశం గుర్తింపు తెచ్చుకుంది. కార్యకర్తల సమగ్ర సమాచారం నిర్వహించడం దగ్గర నుంచి ప్రతీదీ పక్కాగా ఉంటుంది.ఎన్నికల నిర్వహణలో ధన బలం పెరగడానికి టీడీపీ కారణమనే విమర్శలు కూడా ఆ పార్టీ తరచూ ఎదుర్కొంటుంది. చంద్రబాబు హయాంలో బూత్ లెవెల్ మేనేజ్‌మెంట్ అనే పదం చాలా పేరు సంపాదించింది. తెలుగుదేశం పార్టీ ప్రతి ఎన్నికలకూ ఎవరో ఒకరితో పొత్తు పెట్టుకుంది. ఆ పార్టీ చరిత్రలోనే తొలిసారి పొత్తులేకుండా పోటీ చేసింది ఈసారి ఎన్నికల్లోనే.తెలుగుదేశానికి మొదటి భారీ ఓటమి 2004లో వచ్చింది. వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు కేవలం 47 సీట్లతో టీడీపీ సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు వైసీపీ ప్రభంజనంలో కేవలం 23 స్థానాలకే ఆ పార్టీ పరిమితం కావాల్సి వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పూర్తిగా తుడిచి పెట్టుకుపోయింది. ఆ పార్టీ నుంచి గెలిచిన వారినందరినీ తనవైపుకు లాక్కున్నారు కేసీఆర్. నాయకులే కాదు, టీడీపీ కార్యకర్తలు కూడా అదే స్థాయిలో టీఆర్ఎస్ వైపు వెళ్ళారు.ఉమ్మడి ఏపీలోని పార్టీని, కేవలం ఆంధ్రా పార్టీగా చూపించడంలో కేసీఆర్ సఫలం అయ్యారు. తెలుగుదేశం తమను తాము జాతీయ పార్టీగా చెప్పుకుంటుంది. కానీ 2018 ఎన్నికల తరువాత తెలంగాణలో టీడీపీ గుర్తింపు పొందిన పార్టీ హోదా కూడా కోల్పోయింది. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ మళ్లీ తన పాత వైభవం కోసం కష్టపడాల్సిన పరిస్థితి ఉంది. ఆ పార్టీ నాయకుడు చంద్రబాబు వయసుతో సంబంధం లేకుండా కష్టపడటానికి ఎప్పటికీ సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తారు.కుమారుడు లోకేశ్‌కు పార్టీ పగ్గాలు అప్పగించాలన్న చంద్రబాబు కల తాత్కాలికంగా వాయిదా పడవచ్చు. ఇప్పుడు తెలుగుదేశం మళ్ళీ పాత వైభవాన్ని సంపాదించడానికి ఏం చేస్తుంది? ఎవరి నాయకత్వంలో ముందుకు వెళుతుంది అనేది వేచి చూడాలి.



మన పాలన ఆదర్శంగా ఉండాలి: జగన్

రాజధాని వార్తలు, అమరావతి : మన పాలన దేశానికే ఆదర్శంగా ఉండాలని ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తొలి సారిగా సచివాలయంలోని తన ఛాంబర్‌లో అడుగుపెట్టిన సీఎం పలు కీలక దస్త్రాలపై సంతకాలు చేశారు. అనంతరం సచివాలయం మొదటి బ్లాక్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. "అవినీతికి ఆస్కారంలేని పారదర్శక పాలన అందించడానికి ధృడ సంకల్పంతో ఉన్నాం. అనేక సవాళ్లను సైతం ఎదుర్కొని మంచి పనితీరు ప్రదర్శించే ప్రతిభ అధికారులకు ఉంది. అధికారులు తమకున్న పూర్తి అవగాహనతో సహకరించాలి. మీరు పూర్తిగా సహకరిస్తే ప్రజలు, ప్రభుత్వం కల నెరవేరుతుంది. మీపై నాకు పూర్తి విశ్వాసం, నమ్మకం ఉంది. అనవసర వ్యయాన్ని తగ్గించాలి. మంచి పనితీరు కనబరిచే అధికారులను సత్కారాలతో గౌరవిస్తాం. మన పాలన దేశానికే ఆదర్శంగా ఉండాలి. చేసే పనులు మీ ముందు ఉంచుతామని సీజేకు చెప్పా. న్యాయమైన నిర్ణయం జ్యుడీషియల్ కమిషన్ తీసుకోవాల్సిందిగా కోరా. గతంలో కాంట్రాక్టులు అంటే కేవలం తమకు అనువైన వారికే ఉండేవి. ఇక ఆ పరిస్థితి తలెత్తకుండా రివర్స్ టెండరింగ్‌కు వెళ్తాం" అని సీఎం వివరించారు. సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం మాట్లాడుతూ... రాష్ట్రంలో మంచి ప్రతిభావంతులైన అధికారుల సమాహారం ఉంది. లక్ష్యాలు, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పనిచేసే అధికారులు ఉన్నారని తెలిపారు.

ఉద్యోగులకు సీఎం వైఎస్ జగన్ వరాలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులకు వరాల జల్లు కురిపించారు. తొలిసారి సచివాలయానికి వచ్చిన ఆయన శనివారం ఉదయం గ్రీవెన్స్ హాల్‌లో ఉద్యోగులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు 27 శాతం ఐఆర్‌ను ప్రకటించారు. అంతేకాకుండా సీపీఎస్ రద్దుపై ఆదివారం జరిగే మంత్రవర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచుతామని ప్రకటన చేశారు. 27 శాతం మధ్యంతర భృతి ఇస్తూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే మేనిఫెస్టోలోని హామీలన్నీ అమలు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వం నుంచి పాలన అందించాలంటే ఉద్యోగుల సహకారం కావాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రితో ఉద్యోగ సంఘాలు సన్నిహితంగా ఉండటం సర్వసాధారణమని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకోవడానికి సన్నిహితంగా ఉంటారని, గత ప్రభుత్వంతో సన్నిహితంగా ఉన్నవాళ్లను తాను తప్పుపట్టనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్‌గా శ్రీకాంత్ రెడ్డి

రాజధాని వార్తలు, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్‌గా రాయచోటి నియోజకవర్గ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి నియమితులయ్యారు. రాష్ట్రంలో ప్రభుత్వ చీఫ్ విప్‌తో పాటు మరో అయిదుగురు విప్‌లను నియమించారు. విప్‌లుగా కొలుసు పార్థసారధి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, దాడిశెట్టి రాజా, బుడి ముత్యాల నాయుడు, కొరుముట్ల శ్రీనివాసులు ఎంపికయ్యారు. కాగా శ్రీకాంత్‌రెడ్డికి కేబినెట్‌లో స్థానం దక్కుతుందని అందరూ ఆశించినా, సామాజిక వర్గాలకు సముచిత స్థానం కల్పించే ప్రయత్నాల్లో భాగంగా ఆయనకు మంత్రి పదవి దూరమైంది.

బాపట్ల ఎంపీ నందిగం సురేష్‌ను తన స్వగ్రామం ఉద్దండరాయుని పాలెంలో కలిసి అభినందిస్తున్న సాగర్ బోర్ వెల్స్ (మంగళగిరి) అధినేత ఎం. రమేష్ బాబు

మండలి నేత కోసం చర్చోపచర్చలు

అధినేత వద్దకు ఆశావాహులు క్యూ

రాజధాని వార్తలు, అమరావతి : సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అత్యధిక సీట్లు గెలుచుకోవడంతో అందరి దృష్టి శాసనమండలి వైపుకు మళ్లింది. 151 మంది ఎమ్మెల్యేలున్న ఆ పార్టీకి శాసనమండలిలో సంఖ్యాబలాన్ని పెంచుకునే వీలు కలిగింది. మొత్తం 58 సభ్యులు ఉన్న మండలిలో తెలుగుదేశం పార్టీకి 31 మంది, వైసీపీకి ఎనిమిది మంది సభ్యులు ఉన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటికీ శాసనమండలిలో టీడీపీకే ఆధిక్యత దక్కేట్లు ఉంది.

ప్రస్తుతానికి మండలి చైర్మన్‌గా ఎంఏ షరీఫ్, డిప్యూటీ చైర్మన్‌గా రెడ్డి సుబ్రమణ్యం వ్యవహరిస్తున్నారు. ఎన్నికల ముందు వరకు సభా నేతగా మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ఉన్నారు. ఇప్పుడు ఆ పదవి వైసీపీకి దక్కనుంది. దీంతో తదుపరి సభా నాయకుడు ఎవర్నది ఆసక్తికరంగా మారింది. దీంతో మండలిలో ఎవరికి ప్రాధాన్యత ఇస్తారన్నది చర్చనీయాంశంగా మారింది. వైసీపీకి మెజారిటీ వచ్చే వరకు చైర్మన్, డిప్యూటీ చైర్మన్ పదవులూ టీడీపీ పరిధిలోనే ఉండనున్నాయి. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలిచిన ఎమ్మెల్సీలు రాజీనామాలు చేస్తే శాసనమండలిలో నాలుగు ఖాళీలు ఏర్పడతాయి. వైసీపీ ఎమ్మెల్యేలుగా గెలిచిన ఎమ్మెల్సీలు కోలగట్ల వీరభద్రస్వామి, ఆళ్ళ నాని తమ పదవులకు రాజీనామా చేయాల్సి ఉంది. అలాగే తెలుగుదేశం పార్టీ నుంచి పయ్యావుల కేశవ్, కరణం బలరామకృష్ణమూర్తి శాసనమండలి సభ్యులుగా రాజీనామాలు చేయాల్సి ఉంది. ఈ నలుగురు రాజీనామాలు సమర్పిస్తే నాలుగు స్థానాలు ఖాళీ అవుతాయి. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అయిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇంతకు ముందే రాజీనామా చేశారు. దీంతో ఐదు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. ఇందులో పయ్యావుల కేశవ్ స్థానిక సంస్థల కోటలో ఎన్నికైన ఎమ్మెల్సీ కావటంతో ఆయన స్థానాన్ని భర్తీ చేసే అవకాశం లేదని తెలుస్తుంది. ఈ నాలుగు స్థానాలు అధికార పార్టీ అయిన వైసీపీకే దక్కుతాయి. దీనితో ఆ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగుతోంది. సామాజిక వర్గాల వారీగా ప్రాధాన్యత ఇస్తామని జగన్ గతంలోనే ప్రకటించారు. దీంతో ఆశావాహులు ఆయన చుట్టూ ప్రదక్షిణలు మొదలుపెట్టారు. మండలి నాయకుడి హోదా ఎవరికిస్తారన్నది అధికార పార్టీలో ఆసక్తికరంగా మారింది

అక్టోబర్ 15 నుంచి 'రైతు భరోసా': జగన్

రాజధాని వార్తలు,అమరావతి : అక్టోబరు 15నుంచి రైతులకు రూ.12,500 ఇచ్చే రైతు భరోసా కార్యక్రమం ప్రారంభిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ పథకం రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆశాఖ అధికారులతో తాడేపల్లిలోని తన నివాసంలో జగన్ సమీక్ష నిర్వహించారు. నకిలీ విత్తనాల చలామణిపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాల వ్యాపారులపై కఠినంగా వ్యవహరించాలని, అక్రమాలు జరిగితే జైలుకు పంపేందుకు కూడా వెనకడుగు వేయవద్దని సూచించారు.

ఏపీ శాసనసభ ప్రొటెం స్పీకర్‌గా శంబంగి

రాజధాని వార్తలు, అమరావతి : ఏపీ సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత గురువారం ప్రమాణం చేశారు. మంత్రివర్గ సహచరులనూ ఎంపిక చేసుకుని, వారి ప్రమాణ స్వీకారాల తంతును కూడా శుక్రవారం ముగించారు. రాష్ట్ర గవర్నర్ వీరందరితో ప్రమాణస్వీకారం పూర్తి చేయించారు. మరి, ఎమ్మెల్యే, ఎంపీల ప్రమాణ స్వీకారం చేయించేదెవరు.. ? శాసన సభలను నిర్వహించాల్సిన స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లు కూడా సభ ప్రారంభమైన తర్వాతే ఎన్నికవుతారు. వారు కూడా ముందుగా సభ్యులుగా ప్రమాణస్వీకారం చేయాల్సిందే. కొత్త సభ్యులందరితో ప్రమాణస్వీకారం పూర్తి చేయించేందుకు ప్రొటెం స్పీకర్ అనే తాత్కాలిక పదవిని ఏర్పాటు చేశారు.

ప్రొటెం స్పీకర్ గా ఎవరుంటారు ?

ప్రొటెం స్పీకర్ ఎంపికకు కొన్ని నియమాలున్నాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత సభ్యుల జాబితాను శాసనసభ వర్గాలు సిద్ధం చేస్తాయి.ఆ జాబితాలో సీనియర్ సభ్యులుగా ఉన్న వారిని ప్రొటెం స్పీకర్‌గా ఎంపిక చేస్తుంది. ఈ ప్రక్రియ పార్టీలకు అతీతంగా జరుగుతుంది.రాష్ట్ర గవర్నర్ అధికారికంగా ధ్రువీకరించిన తర్వాత ప్రొటెం స్పీకర్ ఎంపిక పూర్తవుతుంది. ప్రొటెం స్పీకర్‌తో అసెంబ్లీలో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు.

ప్రమాణ స్వీకారాల కోసమే

సభలో ఎన్నికైన సభ్యులందరితో ప్రమాణస్వీకారం చేయించడమే ప్రొటెం స్పీకర్ ఏకైక బాధ్యత.సభ్యులందరూ ప్రమాణస్వీకారం చేయడంతోనే ప్రొటెం స్పీకర్ పదవీకాలం ముగుస్తుంది.ఆ తర్వాత కొత్త స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగుతుంది.సభా నిర్వహణను వారికి అప్పగించి ప్రొటెం స్పీకర్ తప్పుకొంటారు. కొత్త శాసనసభలో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అందరికన్నా సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్నారు.1978 నుంచి ఇప్పటివరకూ చంద్రబాబు ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.చంద్రబాబు తర్వాత పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఉంటారు. ఇప్పటివరకూ ఆరు సార్లు ఎమ్మెల్యేలుగా గెలిచారు.అయితే, నాలుగో సారి శాసనసభకు ఎన్నికైన విజయనగరం జిల్లా బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి చిన అప్పలనాయుడుకి ఈసారి ప్రొటెం స్పీకర్‌గా అవకాశం దక్కింది.ఎన్టీఆర్‌తో కలిసి1983లో టీడీపీ తరపున తొలిసారిగా శంబంగి అప్పలనాయుడు ఎమ్మెల్యే అయ్యారు. ఆ తర్వాత 1985,94లో కూడా గెలిచారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో శంబంగి వైసీపీ తరపున పోటీ చేసి, టీడీపీ అభ్యర్థి సుజయ కృష్ణ రంగారావుపై గెలిచారు.సీనియర్లు ఉన్నా, శంబంగికి అవకాశం రావడం చర్చనీయాంశమైంది. ఈ ఎంపిక పెద్దగా ఆశ్చర్యం కలిగించలేదు. ప్రొటెం స్పీకర్ రాజకీయ రహితంగా వ్యవహరించే పదవి అయినా, అధికార పార్టీ తమ రాజకీయ లక్ష్యాలకు అనుగుణంగానే వ్యవహరిస్తుంది. విపక్షం, స్వపక్షం అనే తేడా లేకుండా సీనియర్‌కే అవకాశం ఇవ్వడం ఆనవాయితీ. ఈసారి దానికి కొంచెం భిన్నంగా సాగుతోంది,. అయినా, పెద్దగా అభ్యంతరాలు లేవు.

సవరణ

గత వారం సంచికలో గుంటూరు, కృష్ణా జిల్లాల విజేతలు అనే సంచికలో గద్దె రామ్మోహన్ రావు విజయవాడ (ఈస్ట్) నుంచి గెలుపొందారు. కాని వెస్ట్ అని వచ్చింది. మద్దాళి గిరి, అనగాని సత్యప్రసాద్‌లు టీడీపీ పార్టీతో గెలిచినవారు. వైసీపీ అని వచ్చింది. పొరపాటుకు చింతిస్తున్నాం

అనుసంధానం.. అంతామాయ!

- ఎన్నికల ముందు గోదావరిపెన్నా అనుసంధానం, కోటపాడు ఎత్తిపోతల పథకాలు చేపట్టిన చంద్రబాబు
- కేవలం 58 టీఎంసీలతో ఒకేసారి 15.01 లక్షల ఎకరాలకు నీళ్లిస్తామంటూ ప్రచారం
- రూ.6,719 కోట్ల విలువైన పనులు కాంట్రాక్టర్లకు అప్పగించి కమీషన్లు కొల్లగొట్టిన బాబు
- పనులు నిలిపివేయాలని ఎన్జీటీ ఇచ్చిన తీర్పుతో చంద్రబాబు పాపం బట్టబయలు



రాజధాని వార్తలు,అమరావతి: పది వేల ఎకరాల్లో వరి సాగుకు ఒక టీఎంసీ నీళ్లు అవసరం. ఆరుతడి పంటలైతే ఒక టీఎంసీ నీటితో 15 వేల ఎకరాల్లో సాగు చేయవచ్చు. కానీ, 58 టీఎంసీలతో 15.01 లక్షల ఎకరాలకు ఒకేసారి నీటిని అందించడం సాధ్యమేనా 5.80 లక్షల ఎకరాలకు మించి ఒక్క ఎకరాకైనా అదనంగా నీళ్లందించడం సాధ్యం కాదని సాగునీటి రంగ నిపుణులు తేల్చిచెప్పేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం దీన్ని పెడచెవిన పెట్టారు. అధికారాంతమున కమీషన్లు వసూలు చేసుకోవడానికి, సాగునీరు ఇస్తామంటూ రైతుల చెవ్వుల్లో పువ్వులు పెట్టి ఓట్లు కొల్లగొట్టడానికి చింతలపూడి ఎత్తిపోతల పథకానికి అనుబంధంగా రూ.6,719 కోట్లతో గోదావరిపెన్నా అనుసంధానం తొలిదశ, కోటపాడు చానుబండ విస్సన్నపేట ఎత్తిపోతల పథకాలను చేపట్టారు. ఈ రెండు ఎత్తిపోతల పథకాలకు హైడ్రలాజికల్, పర్యావరణ, కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) తదితర అనుమతులు తీసుకోలేదు. ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ గోదావరి, పెన్నా నదుల అనుసంధానం తొలి దశ పనులను నిలిపివేయాలని జాతీయ హరిత ట్రిబ్యునల్(ఎన్జీటీ) ఇచ్చిన తీర్పు చంద్రబాబు ప్రభుత్వ వ్యవహార శైలికి అద్దం పట్టిందని సాగునీటి రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

అంచనా వ్యయం భారీగా పెంపు

గోదావరి నదికి వరద వచ్చే 90 రోజుల్లో పశ్చిమ గోదావరి జిల్లా రౌతులగూడెం వద్ద నుంచి రోజుకు 56 క్యూమెక్కుల(1977.64 క్యూసెక్కులు) చొప్పున 15.50 టీఎంసీలను ఎత్తిపోసి పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో 2.1 లక్షల ఎకరాలకు సాగునీరు, 6.65 లక్షల మందికి తాగునీరు అందించాలన్న లక్ష్యంతో రూ.1,701 కోట్ల వ్యయంతో 2008 అక్టోబర్ 24న చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని విస్తరించి.. గోదావరి నుంచి రోజుకు అదనంగా 138.52 క్యూమెక్కులు(4,897 క్యూసెక్కులు) చొప్పున 90 రోజుల్లో 38 టీఎంసీలు తరలించి, నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద 2.1 లక్షల ఎకరాలు, ఎర్రకాల్వ కింద 27 వేలు, కొవ్వాడ కాలువ కింద 17 వేలు, తమ్మిలేరు ప్రాజెక్టు కింద 24 వేల ఎకరాలు.. వెరసి 2.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని నిర్ణయించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం అంచనా వ్యయాన్ని 2016 సెప్టెంబరు 3న రూ.4,909.80 కోట్లకు పెంచేసి కాంట్రాక్టర్లకు అప్పగించారు. ఈ పనులను 2019 ఖరీఫ్ నాటికి పూర్తి చేసి 4.9 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లందిస్తామని అప్పట్లో చంద్రబాబు పలుమార్లు హామీ ఇచ్చారు.

బాబు ఎత్తులు చిత్తు

గోదావరి, పెన్నా నదుల అనుసంధానం తొలిదశలో చంద్రబాబు ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కడాన్ని ఎన్జీటీ మరోసారి బహిర్గతం చేసింది. **చంద్రబాబుకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే 'వ్యాప్కోస్' నివేదిక ఆధారంగా గోదావరి,పెన్నా నదుల అనుసంధానానికి సమగ్ర ప్రాజెక్టు నివేదికను రూపొందించి.. సీడబ్ల్యూసీ, పర్యావరణ, హైడ్రలాజికల్, సైట్ క్లియరెన్స్‌లు తీసుకుని పనులు చేపట్టే వారని సాగునీటి రంగ నిపుణులు అంటున్నారు.** కమీషన్ల కక్కుర్తితో ఎలాంటి అనుమతులు లేకుండానే వ్యాప్కోస్ నివేదికను వక్రీకరించి.. గోదావరి,పెన్నా అనుసంధానం చేపట్టి లబ్ధి పొందడానికి చంద్రబాబు ఎత్తుగడ వేశారు. ఆ ఎత్తును ఎన్నికల్లో రైతులు చిత్తు చేశారని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

ప్రణాళికా లోపానికి పరాకాష్ట

నాగార్జున సాగర్ కుడి కాలువకు 152 టీఎంసీలను బచావత్ ట్రిబ్యునల్ కేటాయించింది. 2014కు ముందు నాగార్జునసాగర్‌లో నీటి మట్టం 545 అడుగులు ఉన్నప్పుడు కూడా కుడి కాలువ కింద వరి సాగుకు ప్రభుత్వం నీటిని విడుదల చేసింది. కానీ, 2014 నుంచి 2018 ఖరీఫ్ వరకూ చంద్రబాబు ప్రభుత్వం ఏ ఒక్క ఏడాది కూడా కుడి కాలువ ఆయకట్టులో వరి సాగుకు నీటిని విడుదల చేయలేదు. దాంతో టీడీపీ సర్కార్ తీరుపై గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని చంద్రబాబు గుర్తించారు. ప్రజాగ్రహాన్ని చల్లార్చడం, కమీషన్లు మింగేయడమే లక్ష్యంగా 'వ్యాప్కోస్' నివేదికను వక్రీకరించి, రూ.6,020.15 కోట్లతో గోదావరి,పెన్నా నదుల అనుసంధానం తొలిదశకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా పోలవరం కుడి కాలువలోకి ఇప్పటికే 8,500 క్యూసెక్కులను ఎత్తిపోస్తున్నారు. గోదావరి,పెన్నా అనుసంధానం తొలిదశలో భాగంగా.. చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా ఏడు వేల క్యూసెక్కులను పోలవరం కుడి కాలువలోకి ఎత్తిపోసి, పట్టిసీమ జలాలతో కలిపి తరలిస్తే ప్రవాహ నష్టాలు, మార్గమధ్యంలో వినియోగం పోనూ ప్రకాశం బ్యారేజీకి 14 వేల క్యూసెక్కులు చేరుతాయని.. వాటిలో ఏడు వేల క్యూసెక్కులు కృష్ణా డెల్టాకు విడుదల చేసి, మిగతా ఏడు వేల క్యూసెక్కులను ప్రకాశం బ్యారేజీ జల విస్తరణ ప్రాంతంలో హరిశ్చంద్రాపురం నుంచి ఐదు దశల్లో నీటిని ఎత్తిపోసి నాగార్జున సాగర్ కుడి కాలువలో పోసి, 9.61 లక్షల ఎకరాలకు నీళ్లందించాలని నిర్ణయించారు. చంద్రబాబు ఈ పనులను రెండు ప్యాకేజీలుగా విభజించి, ఎన్నికలకు ఆరు నెలల ముందు కోటరీ కాంట్రాక్టర్లకు అప్పగించి కమీషన్లు దండుకున్నారు.

ఎన్నికలకు మూడు నెలల ముందు అప్పటి జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రాతనిధ్యం వహిస్తున్న కృష్ణా జిల్లాలో, అదీ మైలవరం, నూజివీడు, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో టీడీపీపై తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతుండటాన్ని గుర్తించిన చంద్రబాబు.. రైతులను ఆకట్టుకోవడానికి రూ.699 కోట్లతో కోటపాడు చానుబండ విస్సన్నపేట ఎత్తిపోతలను మంజూరు చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను మళ్లించి, కోటపాడు చానుబండ విస్సన్నపేట ఎత్తిపోతల ద్వారా 50 వేల ఎకరాలకు సాగు నీరందిస్తామని ప్రకటించారు. ఆ పనులను కోటరీ కాంట్రాక్టర్లకు అప్పగించి కమీషన్లు జేబులో వేసుకున్నారు. ఈ ఆయకట్టుకూ 2019 ఖరీఫ్ నాటికే నీళ్లందిస్తామని చెప్పారు.

మోడీ జంబో టీమ్

దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు లేని ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ : కేంద్ర మంత్రివర్గ కూర్పులో నరేంద్ర మోడీ దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష ప్రదర్శించారనే విమర్శలు వస్తున్నాయి. 57 మందితో జంబో టీమ్‌కు మంత్రి పదవులను కట్టబెట్టిన మోడీ, దక్షిణాది రాష్ట్రాలకు, దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు, ముస్లిం మైనార్టీలకు సరైన ప్రాతినిధ్యం కల్పించలేదని సర్వత్రా అసంతృప్తి వ్యక్తమవుతోంది. **ప్రత్యేకించి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లపై కక్ష పూరితంగా వ్యవహరించినట్టు రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.** కర్ణాటక నుంచి ముగ్గురికి అవకాశం ఇచ్చిన మోడీ కేరళ, తెలంగాణా రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరికి బెర్త్ ఖాయం చేశారు. కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికైన నిర్మలా సీతారామన్‌కు ఆర్థిక శాఖ బాధ్యతలు అప్పగించారు. యూపీయే 2 ప్రభుత్వంలో తమిళనాడు నుంచి తొమ్మిది మంది మంత్రులుగా పని చేయగా..నరేంద్ర మోడీ 2.0 ప్రభుత్వంలో తమిళనాడుకు కనీసం ప్రాతినిధ్యం లభించలేదు. నిర్మలా సీతారామన్, సుబ్రహ్మణియన్ జైశంకర్ తమిళనాడు నేతలే కదా... అనే ప్రశ్న ఎదురవుతున్నా.. తమిళ తంబీలు ఈ వాదనతో ఏకీభవించటం లేదు. తమిళనాడులో డీఎంకే-కాంగ్రెస్ కూటమి 37 స్థానాల్లో విజయం సాధించగా తెలి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి ఏఐఏడీఎంకే అభ్యర్థి పన్నీర్ సెల్వం కుమారుడు రవీంద్రనాథ్ కుమార్‌కు తప్పని సరిగా బెర్త్ లభిస్తుందని ఆశించారు. చివరి నిముషంలో కేంద్ర మంత్రి మండలిలో ఏఐఏడీఎంకేకి స్థానం లేదని అమిత్‌షా తేల్చేశారు. ఎంత బతిమిలాడినా మిత్రపక్షాన్ని గౌరవించలేదు. కనీసం ఒక్క స్థానంలోనూ తమ పార్టీ అభ్యర్థిని గెలిపించలేదని ప్రధాని నరేంద్ర మోడీ తమిళనాడుపై అలిగారని, కక్షతో వ్యవహరించారని డీఎంకే అధినేత స్టాలిన్ వ్యాఖ్యానించారు. కేవలం ఏఐఏడీఎంకే సహా తమిళనాడు ప్రజలను మోడీ తిరస్కరించారని టీఎన్‌పీసీసీ అధ్యక్షుడు అళగిరి అన్నారు. మోడీ వ్యతిరేక గాలి వీచినందుకే తమిళనాడును పక్కన పెట్టారని ఆయన వ్యాఖ్యానించారు. నిర్మలా సీతారామన్, జయశంకర్‌కు తమిళనాడు ప్రజలతో సంబంధం లేదని, వీరిద్దరూ తమిళనాడు నేతలుగా పరిగణించలేమని అళగిరి అన్నారు. కనీసం ఒక్క నేతకూ మంత్రి వర్గంలో చోటు కల్పించక పోవటం ఆశ్చర్యకరమన్నారు. ఎన్నికల్లో గెలవకపోయినా రాజ్యసభకు పంపించే అవకాశం ఉన్నా తమిళనాడు నాయకులకు పదవి ఇవ్వక పోవటం గమనార్హమన్నారు. రాజకీయ వ్యాఖ్యాత ఎం.భరత్ కుమార్ మాట్లాడుతూ, "నిర్మలా సీతారామన్ కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎంపికయ్యారు, జయశంకర్ ఢిల్లీకి పరిమితమయ్యారు. వీరిద్దరూ తమిళనాడు ప్రయోజనాలను కాపాడుతారని ఎలా నమ్మగలం" అన్నారు. రాజకీయ విశ్లేషకుడు రవీంద్రన్ దురైస్వామి మాట్లాడుతూ, సీతారామన్, జయశంకర్ వేర్వే ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నా వీరిద్దరి మూలాలు తమిళనాడులోనే ఉన్నాయన్నారు. ఐతే, ఏఐఏడీఎంకేలోని

అగ్రనేతల మధ్య విబేధాల కారణంగానే కేంద్ర మంత్రివర్గంలో తమిళనాడుకు అవకాశం రాలేదని మరో రాజకీయ పరిశీలకుడు డీ.జగదీశ్వరన్ అన్నారు. బీజేపీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు ఎల్.గణేశన్ మాట్లాడుతూ, మంత్రి వర్గం తుది కూర్పు కాదని, విస్తరణలో మళ్లీ కొందరికి అవకాశం వస్తుందని, తమిళనాడుకూ బెర్త్ లభిస్తుందన్నారు. ఏఐఏడీఎంకేకు తప్పని సరిగా మంత్రి పదవి ఇవ్వాలి, మరి చర్చల్లో ఏ జరిగిందో తెలియలేన్నారు. ఇక ఆంధ్ర ప్రదేశ్‌తో బీజేపీ తెగతెంపులు చేసుకున్నట్టు కనిపిస్తోందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సురేశ్ ప్రభు రాజ్యసభకు ప్రాతినిధ్యంవహిస్తున్నారు. ఈ సారి మంత్రి వర్గంలో ఆయనను పక్కన పెట్టారు. ఈ ఎన్నికల్లో ఏపీలోని 25 లోక్‌సభ స్థానాల్లో ఒక్క చోటా బీజేపీ గెలవలేదు. 2014 ప్రభుత్వంలో టీడీపీకి చెందిన సుజనా చౌదరి, అశోక్‌గజపతిరాజు కేంద్ర మంత్రులుగా పని చేశారు. ఇక తెలంగాణ నుంచి కిషన్‌రెడ్డికి అవకాశం ఇచ్చారు, కానీ స్వతంత్ర హోదా పదవి ఇచ్చి ఉంటే బాగుండేదని రాజకీయ పరిశీలకుడు తెలకపల్లి రవి అభిప్రాయపడ్డారు. అజీం వర్సిటీలో పని చేస్తున్న ఆచార్య నారాయణ మాట్లాడుతూ, ప్రస్తుత మంత్రి వర్గం పరిపూర్ణం కాదని, మరి కొన్ని వర్గాలకు స్థానం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఈ మంత్రి వర్గంలో దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు ప్రాతినిధ్యం లేదని, సముచిత స్థానం కల్పించలేదని నారాయణ అన్నారు. కర్ణాటకలో దళితులు, గిరిజనులు బీజేపీకి మద్దతు పలికారని, కొత్తగా ఓబీసీలు జతకలిసినా... మంత్రి వర్గంలో స్థానం కల్పించక పోవటం ఆశ్చర్యకరమని నారాయణ వ్యాఖ్యానించారు. సదానంద గౌడ (వొక్కలిగ), సురేష్ అంగడీ (లింగాయత్)కు మంత్రి వర్గంలో స్థానం ఇవ్వటంతో రెండు ప్రధాన వర్గాలకు సమాన అవకాశం లభించినట్టే. మరో మంత్రి ప్రహ్లాద్ జోషి బ్రాహ్మణ నేత. గత మంత్రి వర్గంలో కర్ణాటక నుంచి సీతారామన్ సహా ఐదుగురికి అవకాశం ఇచ్చారు. కేరళ బీజేపీ అధ్యక్షుడు పీఎస్ శ్రీధరన్ పిళ్ళై మాట్లాడుతూ, దక్షిణాది రాష్ట్రాల నుంచి తక్కువ మంది గెలిచినా నరేంద్ర మోడీ ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారని వాదిస్తున్నారు. ఐతే, కేంద్ర మంత్రి మండలిలో కేరళకూ ప్రాతినిధ్యం లేదు. కేరళ బీజేపీ మాజీ అధ్యక్షుడు వీ.మురళీధరన్ మహారాష్ట్ర నుంచి రాజ్యసభకు ఎంపికయ్యారు. ఇదిలా ఉంటే యూపీయే 2 ప్రభుత్వంలో కేరళకు చెందిన ఎనిమిది మంది కేంద్ర మంత్రులుగా పని చేశారు.

రేషన్ కార్డుల రంగుల మార్పు

రాజధాని వార్తలు, అమరావతి : రేషన్ కార్డులు అనగానే మనకు వైట్ రేషన్ కార్డు, గులాబీ కార్డూ గుర్తొస్తాయి. రేషన్ కార్డుల్ని మార్చేసేయబోతున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. పౌర సరఫరాల శాఖ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న కోన శశిధర్... ఈ రేషన్ కార్డుల మార్పులకు సంబంధించిన అంశాన్ని పరిశీలించబోతున్నారు. ఇప్పటికే పౌరసరఫరాలశాఖ అధికారులు రేషన్ కార్డుల రంగులు, వాటిపై ఉండాల్సిన చిహ్నాలు, ఫొటోలు తదితర అంశాలన్నింటినీ ఉంచిన 5 రకాల కార్డు మోడళ్లను కమిషనర్‌కు ఇచ్చినట్లు తెలిసింది.

కమిషనర్ ఆ మోడళ్లను పరిశీలించి, తన ప్రతిపాదనలను ప్రభుత్వానికి ఇస్తారు. పాత రేషన్ కార్డుల డిజైన్లనే మార్చుతారా... లేక కొత్త రేషన్ కార్డులు కూడా ఇస్తారా అనేది కేబినెట్లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఏపీలో 1,43,81,886 రేషన్ కార్డులు ఉన్నాయి.

రాజధాని క్లాసిఫైడ్స్

వాణిజ్య, క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్రదించండి
9440662699

ఇతరములు

తుళ్ళూరు
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) టైలర్స్
ఫోన్ 9440307123

మందడం
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

వెలగపూడి
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

రాయపూడి
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

రాయపూడి
రియల్ఎస్టేట్ క్రయ,విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 9848442436

రాయపూడి
న్యూ బేకరి
0863-2235185

అరుణోదయ
హెచ్.పి.గ్యాస్ ఏజన్సీ
హుస్సేన్ కట్ట వద్ద,
పాత మంగళగిరి,
9848111905

రాయపూడి
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

కొత్తపల్లి రామయ్య చారిటబుల్ ట్రస్ట్
నూతక్కి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా,
సెల్ : 9182155644

షాప్స్

తుళ్ళూరు
రేమాండ్స్‌టైలర్స్
ఫోన్ : 9492470426

రాయపూడి
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

తుళ్ళూరు
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

తుళ్ళూరు
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

తుళ్ళూరు
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

రాయపూడి
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

తుళ్ళూరు
ఎస్‌యం (స్టైల్ ఫర్ మెన్)
ఫోన్ : 9440307123

మంగళగిరి
శ్రీ పూజిత హెయిర్ అండ్ బ్యూటీ
ఫోన్ : 799301511

మంగళగిరి
శ్రీదుర్గా డిజైనర్స్ (లేడీస్ టైలర్స్)
ఫోన్ : 9959308664

గుంటూరు
న్యూసిటి లింబ్ సెంటర్
ఫోన్ : 9951066705

విజయవాడ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘంలిమిటెడ్
ఫోన్ : 0866-2452129

విజయవాడ
స్టార్స్ ఆటోమొబైల్స్
ఫోన్ : 9848518117

రాయపూడి
న్యూ సింగపూర్ రియల్ ఎస్టేట్స్
ఫోన్ : 9848442436

రాయపూడి
చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్
ఫోన్ : 08645-244266

రాయపూడి
గోపి గోపిక రెడీమెడ్ గార్మెంట్స్
ఫోన్ : 97031 20890

రాయపూడి
శివ గంగా వాటర్
ఫోన్ : 9618965739

యూనివర్సిటీ

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2343000

ఐనవోలు
విఐటీ యూనవర్సిటీ
ఫోన్ : 0863 2370444

హోటల్స్

విజయవాడ
నోవోటెల్
ఫోన్ : 0866 6688999

రాయపూడి
శ్రీ వేంకటేశ్వర ఫుడ్స్
రుచికరమైన భోజనం
ఫోన్ : 76759 70341

రాయపూడి
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ : 9848021898

మల్కాపురం
స్వాగత్ మెస్ ప్యూర్‌వెజ్
ఫోన్ : 90329 58580

రాయపూడి
వేణుగోపాల రెడిమేడ్స్ ఫాన్సీ & హోమ్ నీడ్స్
ఫోన్ : 98483 83650

హస్పటల్స్

విజయవాడ
నవీన డెంటల్ & ఇంప్లాంట్ కేర్
7893187172

విజయవాడ
న్యూఫేస్ క్లినిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

విజయవాడ
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

తుళ్ళూరు
శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ స్టోర్స్
ఫోన్ : 9849216110

మందడం
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
ఫోన్ : 8008685824

చినకాకాని
ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ & జనరల్ హాస్పిటల్
ఫోన్ : 08645-230101

విజయవాడ
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

మంగళగిరి
సాగర్ బోర్ వెల్స్
బుద్ధారోడ్...
యుకో బ్యాంకు ప్రక్కన
మల్లవరపు రమేష్ బాబు
ఫోన్ : 7981075683

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

- మేనేజర్

మంగళగిరి నియోజకవర్గానికి ఆశాభంగం...

ఆర్కేకి మొండిచెయ్యిపై అసంతృప్తి...

రాజధాని వార్తలు, మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గం నుంచి వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆళ్ల రామకృష్ణారెడ్డి ఎలియాస్ ఆర్.కె. కి ఈసారి మంత్రి పదవి ఖాయమని అందరూ భావించారు. ఏ శాఖ ఇస్తారన్న దానిపై చర్చ జరిగింది కానీ అసలు మంత్రి పదవే గల్లంతు అవుతుందని ఎవరూ కలలో కూడా అనుకోలేదు. రెండు సార్లు విజయం సాధించడమే కాకుండా నియోజకవర్గంలో అజాతశత్రువుగా మెలిగారు. **"అన్న క్యాంటిన్" పథకాన్ని ముందు గానే మంగళగిరి పట్టణంలో "రాజన్న క్యాంటీన్ " పేరిట ఉచిత భోజనాన్ని పేద సాదలకు అందించారు.** ఓటు కు నోటు కేసు ద్వారా చంద్ర బాబు నాయుడు ను రఫ్ ఆడిస్తూ దేశ వ్యాప్తంగా పేరు తెచ్చు కున్నారు. తాజాగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి నారా లోకేష్ ను ఓడించి సంచలనం రేపారు.

హామీ ఏమైంది ..?

ఇటీవల జరిగిన ఎన్నికల్లో మంగళగిరి ప్రాంతంలో ప్రచారానికి వచ్చిన వైయస్ జగన్ వేలాది మంది ప్రజల నడుమ ఆర్ కె ను గెలిపిస్తే మంత్రి ని చేస్తానని హామీ ఇచ్చారు.

కానీ ఆ హామీ నెరవేరలేదు. దీంతో మంగళగిరి ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆర్.కె. మంత్రి అయితే నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని ఇక్కడి ప్రజలు ఆశపెట్టుకున్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నందున ఈ నియోజకవర్గ పరిధిలో పెద్దగా అభివృద్ధి చేయలేక పోయారు. ఈసారి అధికారంలోకి వైసిపి వచ్చినప్పటికీ ఆర్. కే .మంత్రి కాలేక పోవడం తో ఇక్కడి ప్రజలు నిరాశకు గురయ్యారు. నామినేటెడ్ పదవిని కేటాయించినా అది మంత్రి పదవి తో సమానం కాదు. ఈ అంశంపై నియోజకవర్గంలో ప్రస్తుతం చర్చ జరుగుతోంది. ప్రతి పక్షాలు ఈ సందర్భంగా విజృంభించి విమర్శలు చేస్తున్నాయ్.

వైసిపి వర్గాలు డిఫెన్స్ లో పడ్డాయి.

మొత్తానికి ఆర్.కె.కి మంత్రి పదవి రాకపోవడం ఇక్కడ పెద్ద సంచలనం రేపింది. దీనిపై అధిష్టానం నుండి ఎలాంటి స్పందన వస్తోందో వేచి చూడాలి.

తెలుగు తేజాల సూపర్ పవర్

రాజధాని వార్తలు : నీట్‌లో 7,16 'జాతీయ' ర్యాంక్‌లు ఇద్దరూ అమ్మాయిలకే. ఏడో ర్యాంకర్ హైదరాబాదీ అయినా స్వస్థలం కర్నూలు జిల్లా గోవిందపల్లె. 16వ ర్యాంకర్‌ది కడప జిల్లా ప్రొద్దుటూరు. ఏపీ నుంచి 39,039 మందికి అర్హత.

రాజధాని వార్తలు దినపత్రికలో పనిచేయుటకు నట ఎడిటర్స్, రాష్ట్రవ్యాప్తంగా ఎడ్మినిస్ట్రేటివ్ ఎగ్జిక్యూటివ్, రిపోర్టర్‌లు కావలెను అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
76809 94755
rajadhanivartalu1@gmail.com

'రాజధాని వార్తలు' పేపర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
94406 62699
76809 94755
rajadhanivartalu1@gmail.com



గ్రాడ్యుయేషన్‌లో అద్భుతమైన ప్రతిభా పాఠవాలతో మెరిసి, అమెరికాలోని ప్రిన్‌స్టన్ యూనివర్శిటీలో ప్రవేశం పొందిన నిహార్. తల్లిద్రండులు అమెరికాలో స్థిరనివాసం ఏర్పరుచుకున్న రాయపూడి గ్రామ వాస్తవ్యులు.

నిర్లక్ష్యంతోనే ముప్పు!

నిపా వైరస్... కేరళాలో ఓ విద్యార్థికి నిపా వైరస్ సోకినట్లు నిర్ధరణ కావడంతో మరోసారి కలకలం మొదలైంది. ఇది జంతువుల ద్వారా వ్యాపించే వైనస్. పండు గబ్బిలాలు, పందుల ద్వారా మనుషులకు సోకుతుంది. కలుషిత ఆహారం. మనుషుల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అవకాశమూ ఉంది. 1999లో మలేసియాలోని పందుల పెంపకందార్లలో నిపా వైరస్ సోకినట్లు తొలిసారిగా గుర్తించారు. 2001లో బంగ్లాదేశ్‌లో బయటపడింది. భారత్‌లో సైతం అప్పుడప్పుడు వెలుగులోకి వస్తూనే ఉంది. గత ఏడాది కేరళలో ఈ వైరస్ బారిన పడి 17 మంది మరణించారు.

రోగ నిర్ధారణ ఇలా..

శరీర ద్రవాలతో చేపట్టే ఆర్‌టీ-పీసీఆర్ పరీక్షతోపాటు, ఎలీసా పరీక్షతో యంటీబాడీలను గుర్తించడం ద్వారా రోగనిర్ధారణ జరుగుతుంది. పీసీఆర్, సెల్‌కల్చర్ వంటి పరీక్షలనూ నిర్వహిస్తారు.

వ్యాప్తి ఎలా..

మలేషియాలో తొలిసారిగా గుర్తించినప్పుడు దాని ప్రభావం సింగపూర్‌లోనూ కనిపించింది. చాలా వరకు అనారోగ్యం పాలైన పందులను నేరుగా స్పర్శించడం, వాటి విసర్జితాలే మనుషుల్లో ఇన్‌ఫెక్షన్లకు దారితీసింది. బంగ్లాదేశ్, భారత్‌లో ఇన్‌ఫెక్షన్లకు పండ్లు,పండ్ల ఉత్పత్తులు కారణమైనట్లు గుర్తించారు. పండ్ల గబ్బిలాల మూత్రం, లాలాజలం ద్వారా కలుషితమైన పండ్ల వల్ల సమస్య తలెత్తినట్లు తేలింది. ఇన్‌ఫెక్షన్‌కు గురైన రోగులతో సన్నిహితంగా మెలిగే కుటుంబ సభ్యులకు, సంరక్షకులకు కూడా సోకే అవకాశం ఉంది. బంగ్లాదేశ్, భారత్‌లలో ఈ వైరస్ బాధితుల విసర్జితాల ప్రభావం కారణంగానే సోకినట్లు తేలింది. నిపా వైరస్ ప్రభావం ఉన్నట్లు గుర్తించిన ప్రాంతాలకు వెళ్లడం పరిహరించాలని, విస్తరించకుండా అడ్డుకోవాలని గురుగ్రామ్‌లోని పరాస్ ఆస్పత్రి వైద్యులు డా.వెంకటకృష్ణన్ సూచించారు.

చికిత్స ఎలా..

ప్రస్తుతానికైతే ఎలాంటి ఔషధాలు, టీకాలు లేవు, నిపా వైరస్‌కు టీకాలేమీ అందుబాటులో లేవని, మెదడు వాపు సమస్యకు గురైన, రోగుల్లో మరణాల రేటును తగ్గించడంలో యాంటీవైరల్ ఔషధమైన రిబావైరస్ కొంతమేర తోడ్పడుతుందని గాజియాబాద్‌లోని కొలంబియా ఆసియా ఆస్పత్రి వైద్యులు డా.దీపక్‌శర్మ పేర్కొన్నారు.

తీకనవస్థాయి శ్వాసకోశ, నాడీసంబంధ సమస్యలతో బాధపడే వారికి సంబంధిత సంరక్షణ చికిత్సలు చేయాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

నివారణ ఎలా...

వైరస్ వ్యాప్తి చెందే అవకాశంఉందని అనుమానం వచ్చినప్పుడు జంతువుల పరిసరాలకు దూరంగా ఉండాలి. ఇన్‌ఫెక్షన్‌కు గురై మరణించిన జంతువుల్ని పూడ్చి పెట్టడం వంటివి జాగ్రత్తగా చేయాలి. ఇన్‌ఫెక్షన్‌కు గురైన జీవుల్ని వేరేచోటకు వెళ్లకుండా నిలువరించాలి. ఇన్‌ఫెక్షన్‌కు సంబంధించి ముప్పు కారకాలపై ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా మనుషులకు సోకకుండా నివారించడమే ప్రస్తుతమున్న మార్గమని నిర్లక్ష్యం వహిస్తే ముప్పు తప్పదని నిపుణుల అభిప్రాయం.

లక్షణాలివీ...

- ఎలాంటి లక్షణాలు కనిపించకపోవడం నుంచి తీవ్రస్థాయి శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్, ప్రాణాంతక మెదడువాపు వ్యాధి వంటివాటి దాకా తలెత్తే అవకాశం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడింది.
- ఇన్‌ఫెక్షన్‌కు గురైన వారిలో తొలిదశలో జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, వాంతులు, గొంతు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి.
- ఇన్‌ఫెక్షన్ సోకడానికి లక్షణాలు బయటికి కనిపించడానికి నాలుగు నుంచి పద్నాలుగు రోజుల వ్యవధి ఉంటుంది.
- తర్వాతి దశలో కళ్లు తిరగడం, మగతగా ఉండటం, మెదడువాపు వ్యాధికి సంబంధించిన నాడీ సంబంధ సంకేతాలు కనిపిస్తాయి.
- తీవ్రస్థాయి మెదడు వాపు వ్యాధి బారినపడి, అందులో నుంచి బయట పడిన వారిలో దీర్ఘకాలంలో నాడీసంబంధ సమస్యలు కనిపిస్తుంటాయి.

- ఖాన్

ఈ నెల 12 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

రాజధాని వార్తలు, అమరావతి : ఈ నెల 12 నుంచి ఏపీ శాసనసభా సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు గవర్నర్ నరసింహన్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 12, 13న కొత్త సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 13వ తేదీన శాసనసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరగనుంది. ఈ నెల 14న శాసనసభ, శాసన మండలి సభ్యులతో ఉభయ సభల సంయుక్తం సమావేశం నిర్వహించనున్నారు. అదే రోజున శాసనసభలో గవర్నర్ నరసింహన్ ప్రసంగిస్తారు. 14 నుంచి శాసనమండలి సమావేశాలు జరగనున్నాయి.

మా ఓటమిని ఓ అనుభవం

జనసేన అధినేత పవన్ కల్యాణ్

రాజధాని వార్తలు, అమరావతి : ఈ ఎన్నికల్లో తమ ఓటమిని ఓటమిగా కాకుండా ఓ అనుభవంగా తీసుకుంటున్నామని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో ఈరోజు పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యులు, పార్టీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఏపీలో ఇటీవల జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరితో పాటు 'జనసేన' పోరాట యాత్ర, ఎన్నికల ప్రచార సభలకు హాజరైన వారికీ తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఈ మేరకు ఓ తీర్మానం చేశారు. నాలుగేళ్ల వయసు గల తమ పార్టీకి ఇన్ని లక్షల మంది ఓటర్లు తమకు ఓటు వేశారంటే అది విజయంగానే భావిస్తున్నట్టు అభిప్రాయపడ్డారు. తమ పార్టీని ఎదగనివ్వకూడదని కొన్ని బలీయమైన శక్తులు అడ్డుపడి పని చేయడంతో ఈ ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలు చూడాల్సి వచ్చిందని అన్నారు. అయితే, తమ పార్టీకి బలమైన క్యాడర్ ఉందని ఈ ఎన్నికలు నిరూపించాయని, భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే పార్టీ కోసం పని చేసే వారందరూ ఒకే తాటిపై ఉండి, ఒకే ఆలోచనా విధానంతో ముందుకెళ్లాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ వ్యవహారాల కమిటీ కాలం ముగిసిందని, మరికొన్ని రోజుల్లోనే మరో కమిటీని పునర్నియామకం చేయనున్నట్టు పవన్ కల్యాణ్ వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మరో కమిటీని నియమించనున్నట్టు చెప్పారు.

రాజ్‌నాథ్ రాజీనామాకు సిద్ధపడ్డారా?

ఈ నేపథ్యంలోనే రాత్రికి రాత్రే పలు కమిటీల్లో చోటు!

న్యూఢిల్లీ : సాధారణంగా ప్రధానమంత్రి తర్వాత ప్రమాణం స్వీకారం చేసే వ్యక్తినే ప్రభుత్వంలో నంబర్ 2గా భావిస్తారు. అలా చూస్తే మోదీ తర్వాత ప్రమాణం చేసిన రాజ్‌నాథ్‌కే ఆ స్థానం దక్కాలి. కానీ మొత్తం ఎనిమిది కేబినెట్ కమిల్లోనూ అమిల్ షాకి సభ్యత్వం కల్పించారు. రాజ్‌నాథ్‌కు తొలుత కేవలం రెండింటిలో మాత్రమే ప్రాతినిధ్యం కల్పించడం తీవ్ర చర్చనీయాంశమయ్యింది. మోదీ ప్రొటోకాల్ ప్రకారం వ్యవహరించలేదని, తన కుడిభుజం అమిత్ షాని నంబర్ టూ అని చాటి చెప్పడానికే రాజ్‌నాథ్ ప్రాధాన్యం తగ్గించారన్న విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో దిద్దుబాటు చర్యలు చేపట్టిన మోదీ రాత్రికి రాత్రి కీలకమైన రాజకీయ వ్యవహారాల కమిటీతో పాటు మొత్తం ఆరు కమిటీల్లో రాజ్‌నాథ్‌కు స్థానం కల్పించారు.

తెరవెనుక ఏం జరిగింది?

పలు కమిటీలు ఏర్పాటు చేసిన ప్రధాని.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌కు రెండు కమిటీల్లోనే చోటు కల్పించారు. అమిత్ షాను అన్ని కమిటీల్లోనూ పెట్టి, రాజ్‌నాథ్‌ను రెండింటికే పరిమితం చేయడం సహజంగానే కలకలం రేపింది. "రాజ్‌నాథ్ సింగ్‌కు ఇది తీవ్ర అవమానం. అలాగని ఆయన అవమానాలు దిగమింగుతూ ఉండే నాయకుడైతే కాదు" అని బీజేపీ నాయకుడొకరు వ్యాఖ్యానించారు. ఆయన చెప్పి నట్టుగానే రాజ్‌నాథ్ చేతులు ముడుచుకొని కూర్చోలేదని, తన హోదాకు భంగం కలగడంతో రాజీనామాకు సిద్ధమయ్యారని తెలుస్తోంది. అంతేకాదు ఆరెస్సెస్ పెద్దల వద్ద కూడా రాజ్‌నాథ్ ఈ విషయం ప్రస్తావించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ప్రధాని వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టారని, రాజ్‌నాథ్‌కు పోన్ చేసి బుజ్జగించారని, రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని నచ్చజెప్పారని పేరు వెల్లడించడానికి ఇష్టపడని బీజేపీ నేత ఒకరు చెప్పారు. ఆ క్రమంలోనే రాత్రి రాజ్‌నాథ్‌కు మరిన్ని కమిటీల్లో చోటు కల్పిస్తూ మోదీ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. ముఖ్యంగా రాజకీయ వ్యవహారాల కమిటీలో చోటు కల్పించడం వల్ల.. అన్ని అంశాలను పర్యవేక్షించే అధికారం రాజ్‌నాథ్‌కు ఉంటుందని, ఆయన ప్రొటోకాల్‌కు వచ్చిన ఇబ్బందేమీ లేదని మోదీ మద్దతుదారులు చెబుతున్నారు.

ఏడు గంటలపాటు రవిప్రకాశ్ విచారణ

రాజధాని వార్తలు,హైదరాబాద్ : టీవీ9 మాజీ సీఈవో రవిప్రకాశ్‌ను బంజారాహిల్స్ పోలీసులు దాదాపు ఏడు గంటలపాటు విచారించారు. బంజారాహిల్స్ డివిజన్ ఏసీపీ కె.ఎస్.రావు, ఇన్‌స్పెక్టర్ ఆర్.కళింగరావు విచారణ చేపట్టారు. రవిప్రకాశ్, ఎంవీకేఎన్ మూర్తి, మోజో టీవీ చైర్మన్ హరికిరణ్ చేరెడ్డిలపై గత నెల 16న అపోసియేట్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పి.కౌశిక్‌రావు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు బంజారాహిల్స్ పోలీసులు నిందితులపై నకిలీ దస్త్రాల సృష్టి, మోసం, ఒప్పందాన్ని ఉల్లంఘించడం, సంస్థకు నష్టం వాటిల్లేలా వ్యవహరించడం తదితర అభియోగాలతో కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా రవిప్రకాశ్‌కు, సినీనటుడు శివాజీకి మధ్య జరిగిన కొన్ని ఒప్పందాలు నిజమైనవా? లేక కావాలనే సృష్టించారా? టీవీ9 సంస్థకు చెందిన ట్రేడ్‌మార్క్‌ను రూ.99 వేలకు విక్రయించినట్లు ఉన్న ఒప్పంద పత్రాల్లోని నిజనిజాలేమిటి? తదితరాల తేల్చే దిశగా పోలీసులు విచారిస్తున్నారు. ఒక వేళ నిజం కాకపోతే తప్పుడు పత్రాలు ఎందుకు? ఎప్పుడు సృష్టించారు? ఈ వ్యవహారంలో ఎవరెవరున్నారో? అనేది నిగ్గుతేల్చడంపై విచారణాధికారులు స్వాధీనం చేసుకున్న ఆధారాలు, ప్రస్తుతం విచారణలో రవిప్రకాశ్ చెబుతున్న సమాధానాలతో పోల్చిచూస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో లోతుగాదర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని కూడా విచారణకు హాజరుకావాలని రవిప్రకాశ్‌కు సూచించామని పోలీసు వర్గాలు తెలిపారు.

నవ్యాంధ్రలో మరో నవీన్ పట్నాయక్

రాజధాని వార్తలు, అమరావతి : వరుసగా ఐదోసారి ఒడిశా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నవీన్ పట్నాయక్ ఆలోచనా విధానాన్ని సీఎం జగన్ అనుసరిస్తున్నారు. పట్నాయక్ సుదీర్ఘ ప్రసంగం చేస్తే అది 10 నిముషాలు మాత్రమే ఉంటుంది. అదే తరహాలో జగన్ కూడా ప్రసంగించి విలువైన కాలాన్ని ఆదా చేస్తున్నారు. అందుకు తార్కాణంగా శుక్రవారం మంత్రి వర్గం ఏర్పాటు కోసం ఆయన కేవలం 12 నిముషాలు మాత్రమే ప్రసంగించారు. మీడియాతో కూడా సుదీర్ఘ సంభాషణలు లేవు. పొడిపొడిగానే మాట్లాడినా అందరూ గుర్తుండిపోయేలా మాట్లాడుతూ ఉన్నారు. 'ఆరు నెలల్లోనో - ఏడాదిలోనో.. మంచి ముఖ్యమంత్రి అనిపించుకుంటా..' అని జగన్ మాట్లాడటం.. డైలాగ్ ఆఫ్ ద ఇయర్ అనిపించుకుంటోంది. ఇన్ని రోజులూ 'ఒక్క అవకాశం ' అడిగిన జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానంటూ ప్రకటించారు. రాజకీయాలను జగన్ వ్యాపారంగానో - అధికారాన్ని ప్రతీకారానికో వాడుకునే ధోరణిని ఏ మాత్రం కనబరచకపోవడం గమనార్హం. ఇదే సమయంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పుల విషయంలో చట్టం తన పని తను చేసుకుపోతుందని తేల్చి చెబుతున్నారు. జగన్ మోహన్ రెడ్డి ఇదే తీరును కొనసాగితే మాత్రం చరిత్రలోనే బెస్ట్ సీఎంగా నిలిచిపోవడం ఖాయంగా కనిపిస్తూ ఉంది. మంత్రి వర్గ ఏర్పాటు విషయంలో కూడా ఐదుగురు డిప్యూటీ సీఎంలు అంటూ.. జగన్ చేసిన ప్రతిపాదన అత్యంత ఆసక్తిదాయకంగా ఉంది. వెనుకబడిన కులాల వారికి అలాంటి అత్యున్నత హోదాలు ఇవ్వడం సమాజంలోనూ ఒక సానుకూల ధోరణిని చాటుతోంది. ఏదో తమకు ఓటేస్తారనే కులానికో డిప్యూటీ సీఎం అనకుండా.. కాపు - మైనారిటీ - ఎస్సీ - ఎస్టీ - బీసీ..అంటూ అన్ని వర్గాలకూ సమ ప్రాధాన్యం ఇస్తున్నారు జగన్.ఇలా ఆయన ఒక ట్రెండ్ సెట్టర్ గా నిలుస్తున్నారు. దార్శినికత ఉన్న నేతకు అవకాశం ఇస్తే రాష్ట్రం బాగుపడుతుందన్న భరోసా కలిగిస్తున్నారు.

నాడు రాజీనామాలు.. నేడు పదవులు

రాజధాని వార్తలు, అమరావతి : ఎమ్మెల్యేలుగా ఎన్నికై మూడేళ్లు కూడా కాకుండానే..జగన్ కోసం నాడు పదవులకు రాజీనామాలు చేసిన వారే ఇప్పుడు కేబినెట్‌లో అధికంగా ప్రాధాన్యత పొందారు. వారిలో ధర్మాన కృష్ణదాస్, పిల్లి సుబాష్ చంద్రబోస్, తానేటి వనిత, ఆళ్ల నాని, మేకతోటి సుచరిత, బాలినేని శ్రీనివాస రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఉన్నారు. ఇక, అదే కోవకు చెందిన వారిలో ఇప్పుడు ఎన్నికల్లో గెలిచిన ప్రసాదరాజు, బాలరాజు, పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, శ్రీకాంత రెడ్డి, కొరుముట్ల శ్రీనివాసులు, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, గొల్ల బాబూరావు వంటి వారు ఉన్నారు. అయితే, నామినేటెడ్ పదవుల్లో.. భవిష్యత్ అవకాశాల్లో వారికి ప్రాధాన్యత ఇస్తారని వైసీపీ నేతలు చెబుతున్నారు.

ఏపీ కొత్త మహిళా మంత్రులు

(మొదటిపేజీ తరువాయి)

అవకాశం కోల్పోయారు. భూమా అఖిలప్రియకు అవకాశం వచ్చింది.

పాముల పుష్ప శ్రీవాణి

పాముల పుష్ప శ్రీవాణి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈసారి మంత్రిగా అవకాశం పొందారు. ఈ మాజీ టీచర్ విజయనగరం జిల్లా కురుపాం అసెంబ్లీ స్థానం నుంచి వరుసగా రెండో సారి గెలిచారు. జియ్యమ్మ వలస మండలంలోని చినమేరంగి కోటలో నివాసం ఉంటున్నారు. ఉపాధ్యాయ వృత్తిని వీడి భర్త ప్రోత్సాహంతో రాజకీయ ఆరంగేట్రం చేశారు.పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన పుష్ప శ్రీవాణి రాజకీయంగా రాణిస్తూ ఈసారి ఎస్టీ మహిళా కోటాలో మంత్రిపదవిని ఆశించి, పొందారు.2014 ఎన్నికల్లో 27 ఏళ్ల వయసులో శ్రీవాణి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వైసీపీ తరుపున బరిలో దిగి 19,083 ఓట్ల తేడాతో గెలిచారు. 2019 ఎన్నికల్లోనూ వరుసగా రెండోసారి విజయకేతనం ఎగురవేశారు. ఈసారి 26,602 ఓట్ల ఆధిక్యతను సాధించారు.

తానేటి వనిత

వనిత తొలుత తెలుగుదేశం పార్టీ నుంచి రాజకీయ ఆరంగేట్రం చేశారు. 2009లో గోపాలపురం ఎస్సీ రిజర్వుడు సీటు నుంచి విజయం సాధించారు. ఆ తర్వాత వైసీపీలో చేరారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా కొవ్వూరులో పోటీ చేసి పరాజయం పాలయ్యారు.2019లో మళ్లీ రంగంలోకి దిగి 25,248 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 45 ఏళ్ల వనిత ఎమ్మెస్సీ చదివారు. కొవ్వూరు నివాసి. భర్త డాక్టర్ శ్రీనివాసరావు ఆమెను రాజకీయాల్లో ప్రోత్సహించారు.కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబు ప్రోత్సాహంతో రాజకీయ ప్రవేశం చేసినప్పటికీ ఆ తర్వాత స్వశక్తితో గుర్తింపు సాధించారు.

మేకతోటి సుచరిత

మేకతోటి సుచరిత మొదట జెడ్పీటీసీగా రాజకీయ ప్రవేశం చేశారు. ఆ తర్వాత ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు కావడంతో తొలిసారిగా 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున బరిలో దిగి విజయం సాధించారు.ఆ తర్వాత పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి 2012 ఉప ఎన్నికల్లో వైసీపీ తరుపున పోటీ చేసి గెలిచారు. కానీ 2014 సాధారణ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. ఇక తాజాగా 2019 ఎన్నికల్లో మరోసారి వైసీపీ తరుపున పోటీ చేసి టీడీపీ, జనసేన తరుపున పోటీ చేసిన మాజీమంత్రులు డొక్కా మాణిక్య వరప్రసాద్, రావెల కిషోర్ బాబులను ఓడించారు. 7,398 ఓట్ల ఆధిక్యం సాధించారు.47 ఏళ్ల సుచరిత మూడోసారి గెలిచి వైసీపీలోని సీనియర్ మహిళా ఎమ్మెల్యేల్లో ఒకరిగా నిలిచారు. గుంటూరులోని ఫిరంగిపురంలో ఉంటున్న సుచరిత గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆమె భర్త ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు.

సీబీఐకి ఏపీలో గ్రీన్ సిగ్నల్ !

(మొదటిపేజీ తరువాయి)

సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. వేల కోట్లు విలువ చేసే హాయ్ ల్యాండ్ రెండు వందల కోట్లకు మాత్రమే విలువ చూపించారు. దీని వెనుక నాటి మంత్రి లోకేశ్ ప్రమేయం ఉందని వైసీపీ అప్పట్లోనే ఆరోపణలు చేసింది. దీంతో..ఇప్పుడు వేలాది మంది బాధితులు ఉన్న అగ్రిగోల్డ్ స్కాంలో కీలకమైన హాయ్‌లాండ్ పైన విచారణ కోరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే, జగన్ వేయబోయే అడుగులు ఏంటో ఈ నెల 10వ తేదీ తరువాత స్పష్టం కానుంది.

జగన్ బాధ్యతల స్వీకరణ

తొలి మూడు సంతకాలు

రాజధాని వార్తలు, అమరావతి : ఏపీ నూతన ముఖ్యమంత్రి జగన్ సరిగ్గా నిర్ణయించిన ముహూర్తం మేరకు 8.39 గంటలకు సచివాలయంలోని తొలి బ్లాక్‌లో ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రవేశించారు. వేద పండితుల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి సీట్లో ఆసీనులయ్యారు. సచివాలయంలో ముఖ్యమంత్రి ఘన స్వాగతం లభించారు. ఆ వెంటనే మొదటి బ్లాక్‌లో ప్రవేశించారు. అక్కడ శృంగేరీ మఠం నుండి వచ్చిన వేద పండితులు ఆశీర్వాదం ఇవ్వగా..ఆ వెంటనే తన తండ్రి చిత్ర పటానికి నివాళి అర్పించి బాధ్యతలు స్వీకరించారు. ఆయన బాధ్యతలు స్వీకరించిన వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం..డీజీపీ గౌతం సవాంగ్ స్వీటు ఇవ్వబోగా..ఆయనే తిరిగి వారికి స్వీటు తినిపించారు. ముఖ్యమంత్రి సలహాదారుడు అజయ్ కల్లాం, కార్యాలయ అధికారులు..పార్టీ నేతలు.. సచివాలయ ఉద్యోగ సంఘాల నేతలు..కాబోయే మంత్రులు..ఎమ్మెల్యేలు జగన్‌కు శుభాకాంక్షలు చెప్పారు. జగన్ తన వద్దకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రిగా సచివాలయంలో బాధ్యతలు స్వీకరించగానే మూడు ఫైళ్ల పైన సంతకాలు చేసారు. అందులో తొలి సంతకం ఆయన ప్రకటించిన నవ రత్నాల్లో భాగంగా ఇప్పటికే ప్రకటించిన విధంగా ఆశా వర్కర్లకు జీతం రూ. 3వేల నుంచి రూ.10 వేలకు పెంచుతూ, అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవేకు అనుమతి కోరుతూ కేంద్రానికి నివేదిస్తూ రెండో సంతకం చేసారు. ఇక, కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టు బీమా రూ.10లక్షలకు పెంచుతూ సంతకం చేశారు.ఉద్యోగ సంఘాల నేతలు తాము కలిసేందుకు అనుమతి ఇవ్వాలని కోరగా, జగన్ ఈ రోజే మాట్లాడుతానంటూ హామీ ఇచ్చారు. అదే సమయంలో అధికారులను ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరించి వారి నుండి శుభాకాంక్షలు అందుకున్నారు.

త్వరలో మూడు జిల్లాలు



సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి రాష్ట్రంలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వైకాపా ప్రతి లోక్‌సభ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఈ హామీ అమలుకు కసరత్తు ప్రారంభించింది. దీనిలో భాగంగానే ఇప్పటి వరకు ఒకే జిల్లాగా ఉన్న గుంటూరులోని గుంటూరు, బాపట్ల, నరసరావుపేట లోక్‌సభ నియోజకవర్గాలను నూతన జిల్లాలుగా ఏర్పాటు చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ)కు యంత్రాంగం ప్రతిపాదనలు పంపింది. ఒక్కొక్క నియోజకవర్గంలో ఏడు శాసనసభ నియోజకవర్గాలు ఉండగా వాటిలో ఉన్న మండలాలు, గ్రామాల సంఖ్య, జనాభా, విస్తీర్ణం తదితర వివరాలతో నివేదిక ఇచ్చింది.

గుంటూరు రెవెన్యూ డివిజన్లోని తాడికొండ, మంగళగిరి, ప్రత్తిపాడు, గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, తెనాలి రెవెన్యూ డివిజన్లోని పొన్నూరు, తెనాలి నియోజకవర్గాలు గుంటూరు లోక్‌సభ పరిధిలో ఉన్నాయి. నరసరావుపేట రెవెన్యూ డివిజన్లోని నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండతోపాటు గురజాల రెవెన్యూ డివిజన్లోని గురజాల, మాచర్ల నియోజకవర్గాలు, గుంటూరు రెవెన్యూ డివిజన్లోని సత్తెనపల్లి, పెదకూరపాడు నరసరావుపేట లోక్‌సభ పరిధిలో ఉన్నాయి. బాపట్ల, వేమూరి, రేపల్లె, ప్రకాశం జిల్లాలోని చీరాల, అద్దంకి, పర్చూరు, సంతనూ తలపాడు నియోజకవర్గాలు బాపట్ల లోక్‌సభ పరిధిలో ఉన్నాయి. అయితే ఈ నియోజకవర్గం భౌగోళికంగా ఎక్కువ విస్తీర్ణంలో ఉండటంతో బాపట్ల కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేసే పక్షంలో ప్రకాశం జిల్లాలోని కొన్ని మండలాలను సమీప ఒంగోలు జిల్లాలో కలిపే అవకాశముందని అధికారవర్గాలు తెలిపాయి. గుంటూరు, నరసరావుపేట లోక్‌సభ నియోజకవర్గాలు జనరల్ కాగా బాపట్ల ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం.

- రెండు నియోజకవర్గాల్లో విస్తరించిన మండలాలు, జిల్లాలో రెండు పక్కపక్కనే ఉన్న శాసనసభ నియోజకవర్గాల్లోని మండలాల్లో కొన్ని గ్రామాలు ఒక దానిలో చేరుతుండగా, మరికొన్ని పొరుగు దానిలోకి వెళుతున్నాయి. గుంటూరు మండలంలోని గుంటూరులో కొంత భాగం తూర్పు నియోజకవర్గంలోకి వెళుతుండగా ఇదే మండలంలోని రెడ్డి పాలెం, జొన్నలగడ్డ, గోరంట్ల, ఏటుకూరు, బుడంపాడు గ్రామాలు ప్రత్తిపాడు నియోజకవర్గంలోకి వస్తాయి.
- గుంటూరు మండలంలోని గుంటూరు నరగంలో కొంత భాగం, కొరిటెపాడు, ఆర్.అగ్రహారం ప్రాంతాలు పశ్చిమ నియోజవర్గంలోకి వస్తాయి. ఇదే మండలంలోని పెదపలకలూరు, చినపలకలూరు, నల్లపాడు, అంకిరెడ్డిపాలెం, పొత్తూరు, చోడవరం ప్రత్తిపాడు నియోజకవర్గం పరిధిలోకి వస్తాయి. నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా వీటిపై అధికారులు చర్చించనున్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2019-21, Cell 94406 62699, Email : rajadhanivartalu1@gmail.com